జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 19-3-2025 www.prajajyothinews.com పేజీలు : 10





## గర్భిణీ స్త్రీలు సరైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ మార్చి 18(ప్రజాజ్యోతి ప్రతినిధి):** గర్భిణీ స్త్రీలు సరైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వారితోపాటు, వారికి పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

2 లో..

# గుప్పుమంటున్న గుడుంబా



- జోరుగా పట్టికే బెల్లం అమ్మకం
- మద్యానికి దీటుగా నాటుసారా అమ్మకాలు
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ
- లబోదిబోమంటూ విలపిస్తున్న నిరుపేద కుటుంబాలు

14 లో..

**మోతె మార్చి 18 (ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రంలోని పలు గ్రామాలలో గుడుంబా గుప్పుమంటుంది. ఇదంతా తెలిసిన సంబంధిత ఎక్సైజ్ శాఖ పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బహిరంగంగా గుడుంబా అమ్మకాలు జరుగుతున్న ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు మోతె మండల పరిధిలో ని పలు గ్రామాలలో సుమారు 90 పైగా గుడుంబా కేంద్రాలు ఉన్నాయని స్థానికుల ద్వారా తెలిసింది మద్యం తాగడానికి స్తోమత లేని వారు గుడుంబా కేంద్రాలకు వెళ్లి తాగుతున్నట్టు తెలిసింది. లీటరుకు 100 రూపాయలు నుండి 120 వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. గుడుంబాకు బానిసై కుటుంబాలలో కలహాలు అనారోగ్యానికి గురవుతున్నారని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. గుడుంబా మత్తులో రాత్రి వేళలో గొడవలు సృష్టిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## చందంపేట మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖి

- గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి
- విద్యార్థులు చదువులలో రాణించాలి
- పేదవారికి మెరుగైన చికిత్స అందించాలి
- కలెక్టర్ ఇలా త్రిపాఠి

14 లో..



## కేంద్రం మెలికతో చిక్కు ఇందిరమ్మ ఇండ్లకు గ్రహణం



- పథకంలో గ్రామీణ ప్రాంత అర్హుల జాబితాపై కేంద్రం మెలికఆవాస్ యోజన నిధుల మంజూరీపై కొత్త పేచీ
- తాము రూపొందించిన యాప్ తో మళ్లీ సర్వే చేయాలని షరతు
- ఇప్పటికే 30 లక్షల దరఖాస్తులు స్వీకరించిన రాష్ట్ర ప్రభుత్వం
- 20 లక్షల మంది అర్హులుగా నిర్ధారణ.. జాబితా సిద్ధం

నిడమనూరు, మార్చి 18(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లకు గ్రహణం పట్టుకున్నది. ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆ ఇండ్ల నిర్మాణాలకు కేంద్రం మోకాలడ్డుతున్నది. ఇప్పటికే ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం నిధులపై భారీ ఆశలు పెట్టుకున్నది. కానీ లబ్ధిదారుల ఎంపిక విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం, చేపట్టిన ప్రక్రియను కేంద్రం అంగీకరించడం లేదు. దీంతో రాష్ట్రంలో పేదల ఇళ్లకు సంబంధించిన ఇందిరమ్మ పథకం అమలు విషయంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మళ్లీ పేచీ నెలకొంది. గ్రామీణ ప్రాంత ఇళ్లకోసం అందిన సుమారు 30 లక్షల దరఖాస్తులపై సర్వే చేసిన రాష్ట్ర ప్రభుత్వం..23 లక్షల దరఖాస్తుదారులను అర్హులుగా గుర్తించి, జాబితా సిద్ధం చేసింది. ఆ దరఖాస్తులను కేంద్ర ప్రభుత్వానికి అందజేసింది.

7 లో..

# మురుగు కాల్వకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి:అవిశెట్టి శంకరయ్య

**చిట్యాల మార్చి 18(ప్రజా జ్యోతి)**
మురికి కాలువకు మట్టి కట్ట అడ్డుగా వేయడంతో ఊరకుంటలోకి వెళ్లాల్సిన మురుగు నీరంతా కాలువల్లో నిలిచిపోయి భరించరాని దుర్వాసన మధ్యన నివాస ప్రజలు ఉండలేకపోతున్నారని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు .సోమవారం నాడు నేరడ గ్రామంలో ప్రజా సమస్యల పై పోరుబాట కార్యక్రమంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న మురికి కాలువలు రోడ్డు పక్కన గల ఊరకుంటలోకి వెళ్లాల్సి ఉండగా ఆ కుంటను సాగునీరుతో నింపి అడ్డంగా మట్టికట్ట వేయడం వల్ల మురుగునీరు వెళ్లకుండా ఆగిపోయిందని దీనికి ప్రత్యామ్నాయం చూపాలని అన్నారు గ్రామంలో 4 వాటర్ ట్యాంకులు నిర్మాణం చేసి ఉన్న ఒక్క ట్యాంక్ కూడా కృషానీటితో నింపకుండా బోర్ వాటర్ కృష్ణావాటర్ కలిపి ప్రజలకు త్రాగునీరుగా




అందిస్తున్నారని ప్రత్యేక పైప్ లైన్ ద్వారా కృష్ణ వాటర్ అందించాలని డిమాండ్ చేశారు రోడ్డు వెడల్పు ద్వారా ఇల్లు కోల్పోతున్న వారికి నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కందగట్ల గణేష్ ,నాయకులు కల్లూరి లక్ష్మయ్య, పోలోజు ఈశ్వర చారి, ఐతరాజు అంజయ్య చిరబోయిన వెంకన్న ,ఐతరాజు సత్తయ్య, వడ్డేపల్లి స్వామి, చిరుబోయిన విజయ్, దూడల యాదయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌కు ఆలయ కమిటీ సన్మానం

### - భక్తాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అడిషనల్ కలెక్టర్



**హాలియా,మార్చి18(ప్రజా జ్యోతి)**
ఇటీవల హాలియా పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయాన్ని మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ జె.శ్రీనివాస్ ఆలయాన్ని సందర్శించారు.ఆలయానికి విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ కు పాలకమండలి సభ్యులు ఘనంగా స్వాగతించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పూజారులు ఆశీర్వచనం చేశారు.అనంతరం పాలకమండలి సభ్యులు అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్.ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.అనుముల మండలంలోని నెట్ కాన్ఫరెన్స్ లో పాల్గొని మార్గమధ్యంలో ఉన్న దేవాలయాన్ని వారు సందర్శించారు. అనంతరం శివాలయ కమిటీ చైర్మన్ చేరుపల్లి ముత్యాలు శివాలయానికి సంబంధించిన భూమి వివాదంపై విచారణ జరపాలని వినతి పత్రం సమర్పించారు.సన్మానించిన వారిలో గౌరవ అధ్యక్షులు కాకునూరి నారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,ప్రముఖ పారిశ్రామికవేత్త చిట్టిప్రోలు యాదగిరి,శివాలయ కమిటీ చైర్మన్ చెరుపల్లి ముత్యాలు,రాజా రమేష్ యాదవ్,పేలపూడి బాలకృష్ణ, యాద ఈదయ్య,రేవంత్ రెడ్డి అభిమాన సంఘం అధ్యక్షుడు నాగయ్య,బందిలి పెద్ద సైదులు, కేశవులు,పూజారులు రమణాచార్యులు,భీష్మాచారి తదితరులు ఉన్నారు.

# గర్భిణీ స్త్రీలు సరైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ మార్చి 18(ప్రజాజ్యోతి ప్రతినిధి):**
గర్భిణీ స్త్రీలు సరైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వారితోపాటు, వారికి పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అందువల్ల ప్రతి గర్భిణీ ఆరోగ్యవంతమైన పిల్లల్ని ప్రసవించేందుకు పండ్లు, పాలు, కూరగాయలు, ఆకుకూరలు, మాంసాహారం వంటి మాంసకృత్తులు, ప్రోటీన్లు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడం, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం, మూఢనమ్మకాలు, అవగాహన లోపం, తదితర కారణాల వల్ల జిల్లాలో శిశు మరణాలు సంభవిస్తున్నాయని, ఇకపై శిశు మరణలు సంభవించకుండా ప్రతి ఒక్కరూ ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలు, వారి తల్లిదండ్రులు, అత్తమామలు దృష్టి సారిస్తే ఇవి తగ్గిపోతాయని తెలిపారు. బుధవారం ఆమె చందంపేట మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలో సౌకర్యాలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకి ఇస్తున్న పౌష్టికాహారం, తదితర వివరాలను, రిజిస్టర్ లను పరిశీలించారు. ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని...? పిల్లలు ఎంతమంది ఉన్నారని..? అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలింతలు, గర్భిణీ స్త్రీలతో ఆమె మాట్లాడుతూ నవ మాసాలు మోసి పుట్టిన పిల్లలు చనిపోతే ఆ తల్లితో పాటు, కుటుంబానికి ఎంతో వేదన మిగులుతుందని, అందువల్ల అలా జరగకుండా మంచి ఆహారం తీసుకున్నట్లయితే



పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. శిశు మరణాలను నివారించడం, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, మహిళలు పౌష్టికాహారము, ఆరోగ్య పరీక్షలు తదితర అంశాలపై ఈనెల 28 న మేళా నిర్వహించడం జరుగుతుందని, ఈ మేళాకు హాజరు కావాలని ఆమె కోరారు.గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారంతో పాటు, క్రమం తప్పకుండా ఆస్పత్రులకు వెళ్లాలని పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో లింగ నిర్ధారణ పరీక్ష చేయించుకోవద్దని, ఒకవేళ ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్ష చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యాధికారి, సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి అందరు విధులకు హాజరు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మందుల స్టాక్ రిజిస్టర్ తదితర వివరాలు అన్నింటిని జిల్లా కలెక్టర్ పరిశీలించడమే కాక ,ఆసుపత్రి ని తిరిగి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని తనిఖీ చేశారు. ఆరవ, పదవ తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడివో లక్ష్మి, వైద్యాధికారి చందూలాల్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ఎస్ఓ కవిత, తదితరులు ఉన్నారు.

# నల్లగొండజిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా గోపగాని మాదవి

**నిడమనూరు, మార్చి 18 (ప్రజాజ్యోతి):**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన చారిత్రాత్మక నిర్ణయమని నల్లగొండ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగని మాదవి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం త్రిపురారం మండల కేంద్రంలోని మహిళ కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో బీసీలకు సరైన ప్రాధాన్యత కల్పించకపోవడంతో రాజకీయంగా బీసీ నాయకులు అనచివేతకు గురయ్యారన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ బిల్లులో 42 శాతం వల్ల విద్యా, ఉద్యోగం, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లలో బీసీలకు నాయం చేకూరుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్టంలో గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగం పెరిగిపోయిందని, యువతకు అవకాశాలు లేక వలసలు వెళ్లి పరిస్థితి తలెత్తిందన్నారు. కాంగ్రెస ప్రభుత్వం అధికారంలో రాగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు యువత స్వయం ఉపాధి పొందడానికి రూ. 6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాస్ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. అర్హులైన ప్రతి. ఓక్కరూ ప్రభుత్వ నిబందనల ప్రకారం రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వ కట్టుబడి ఉందన్నారు. ఈకార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

# క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం

**చిట్యాల మార్చి 18(ప్రజా జ్యోతి)**




చిట్యాల మండలం నేరడ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివించే తల్లులకు స్నేహ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేసి మహిళలకు ఉచిత శిక్షణ ఇప్పించి ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమంలో గడ్డం ప్రదీప్ రెడ్డి యాస సరళ పాల్గొని మాట్లాడుతూ ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివించే తల్లులకు పేద కుటుంబాలకు సంబంధించిన వారిని ఎంపిక చేసి 45 రోజుల పాటు కుట్టు శిక్షణలో శిక్షణ అందించి అనంతరం కుట్టుమిషన్లు ఉచితంగా పంపిణీ చేయుటకు ఏర్పాటు చేయనని ఈ కార్యక్రమమును పేద మహిళా తల్లులు ఉచితంగా శిక్షణ పొందడం వలన ఆ కుటుంబాలకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇందిర శారద మామిడిపల్లి దీపిక సభ్యులు విద్యార్థుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**చౌటుప్పల్ మార్చి 18 (ప్రజాజ్యోతి)**



కొయ్యలగూడెం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు రాజారాం సిద్ధిరాములు సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాచర్ల సంతోష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం రాజారాం సిద్ధిరాములు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కొలను మధుసూదన్, గుర్రం రాఘవేంద్ర, గుర్రం సత్తిరెడ్డి, పొట్ట బత్తిని పురుషోత్తం, పొట్ట బత్తిని హరే రామ్, ఎర్రగుంట వెంకటేశం, ఇప్ప లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ చెన్నకేశవ స్వామి రథోత్సవం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 18 (ప్రజాజ్యోతి)**
మున్సిపాలిటీలోని ముక్తాపూర్ గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ నవమి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రోజున రథోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా సాగింది. ఈ సందర్భంగా వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసిన రథంపై శ్రీ చెన్నకేశవస్వామి పురవీధుల్లో ఊరేగారు. కోలాటం నృత్యాలు ఆకట్టుకున్నాయి. భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి కౌన్సిలర్స్ కొంగరి కృష్ణ మాజీ సర్పంచులు దారెడ్డి మల్లారెడ్డి దేవాలయ చైర్మన్ గుండ్ల రమేష్ గౌడ్ మునుకుంట్ల బాలచంద్రం గౌడ్ గుండ్ల హరిశంకర్ గౌడ్ ధర్మకర్తలు దేవిగారి ధనుంజయ మోడపు అశోక్ గౌడ్ మునుకుంట్ల రాంకుమార్ గౌడ్ గోదాసు



శ్రీనివాస్ మన్నే దానయ్య పోతగల్ల రవి, దొర గండ్ల ప్రభాకర్, కొండమడుగు భాస్కర్, గొలనుకొండ సుగుణమ్మ మల్లయ్య, ఇడమోని ధనలక్ష్మి పాండు భక్తులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనసాగుతున్న నిరసన దీక్షలు

**మద్దతు తెలిపిన ఎంజెఎఫ్**



**చింతలపాలెం మార్చి 18 (ప్రజా జ్యోతి) :**
ఎస్సీ వర్గీకరణ చట్ట రూపం దాల్చే వరకు గ్రూప్ ఉద్యోగ ఫలితాలను, నియామాకాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి హుజూర్ నగర్ ఇంచార్జ్ బచ్చలకురి ప్రసాద్ మాదిగ అన్నారు. చింతలపాలెం మండలం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చింతలపాలెం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కణితి ప్రశాంత్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు గత వారం రోజులుగా కొనసాగుతున్నాయి. ఈ నిరసన దీక్షలో ఎంజెఎఫ్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేస్తామని చెబుతూనే మరోవైపు ఎస్సీ వర్గీకరణ జరగకుండా గ్రూప్ ఉద్యోగ ఫలితాలను, నియమాకాలను విడుదల చేస్తూ మాదిగ .మాదిగ ఉప కులాలకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వర్గీకరణ ప్రక్రియను శాస్త్రీయంగా, న్యాయబద్ధంగా అన్ని ఉప కులాలకు సామాజిక న్యాయం జరిగే విధంగా వేగవంతం చేయాలని, అప్పటిదాకా ఎలాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిలక ఏసు మాదిగ, ఎంజెఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గొల్లపూడి రాకేష్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు చింత్రియాల రామారావు మాదిగ, చింత్రియాల సోమయ్య మాదిగ, చింత్రియాల పిచ్చయ్య మాదిగ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చింత్రియాల సురేందర్ మాదిగ, పేరుపొంగు శ్రీను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### ఓటర్ జాబితా తయారీ, ప్రక్షాళనలో

# రాజకీయ పార్టీలు సహకరించాలి...

**- అఖిలపక్ష బేటీ లో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్**

**మిర్యాలగూడ, మార్చి 18, ( ప్రజాజ్యోతి ):**
ఓటర్ జాబితా, ప్రక్షాళనలో అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ అన్నారు. మంగళవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆన్ లైన్లో రోజు వారీగా ఓటర్ నమోదు అవుతున్న ఫామ్ 6, 7, 8ల పరిష్కా రం, డూప్లికేట్ ఓటర్ల తొలగింపు, బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై మంగళ వారం సబ్ కలెక్టరేట్ కాన్ఫ రెన్స్ హాలులో నిర్వహిం చిన అఖిల పక్ష సమావే శంలో ఆయన మాట్లాడు తూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటర్ గా నమోదు చేసుకోవాలని కోరారు. అదేవిదంగా అభ్యంతరాలు, ఓటర్ కాని విషయాలు,చిరునామా మార్పు, బదిలీలు చేసుకునే అవకాశం ఎన్నికల సంఘం నిరంతరం కల్పించిందని ఆయన అన్నారు. ఎన్నికల ప్రక్రియకే కాకుండా ఓటర్ జాబితా తయారీ, ప్రక్షాళన లో అన్ని రాజకీయపార్టీలు సహకరించాలని ఆయన కోరారు. నాయకుల సలహాలు, సూచనలు తీసుకున్నారు.మిర్యాలగూడ, దామరచర్ల, మాడ్గులపల్లి, వేములపల్లి మండ లాల తహసీల్దార్లు ఎన్.హరిబాబు,జవహర్లాల్, సురేష్, పుష్పలత, ఎన్నికల డిప్యూటీ



తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, జెఎ ఫణి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షు డు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామ కృష్ణ, పందిరి అనిత,పాతు రి శరత్, బిఆర్ఎస్ నాయకులు డి. రవినాయక్, సీపీఎమ్ జిల్లా కమిటీ సభ్యులు వి. వెంకటేశ్వర్లు, శ్రీనునాయక్, తెలంగాణ జన సమితి నాయకులు సత్యప్రకాష్ నాయుడు, ఎఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారుఖ్, బిఎస్పీ పట్టణ అధ్యక్షుడు దినేష్ లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మందుల సామేల్

**తుంగతుర్తి, మార్చి 18, (ప్రజా జ్యోతి)**
రాష్ట్ర అసెంబ్లీలోతెలంగాణ రాష్ట్రం ఎస్సీ(ఎబిసి)వర్గీకరణ బిల్లును రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి కృతజ్ఞత తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...దశాబ్దాల కాలంగా అన్ని రంగాల్లో మాదిగలు వెనుకబడిపోయారని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణకు రాష్ట్ర క్యాబినెట్ ఉప సంఘం ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మాలలకు కూడా మద్దతు తెలిపినందుకు అభినందనలు తెలిపారు. తన నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడి హత్య జరిగిందని ఈ విషయంపై దోషులకు కఠినంగా శిక్ష పడేటట్టు చూడాలని సభాపతి ద్వారా అసెంబ్లీలో మాట్లాడారు.



# 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**- నల్లగొండ అదనపు కలెక్టర్ శ్రీనివాస్**

**నిడమనూరు, మార్చి 18 (ప్రజాజ్యోతి):**



రాజ్యాంగంలో కల్పించిన ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత అని ..18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నిడమనూరు మండల కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులో నాగార్జున సాగర్ నియోజక వర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీనివాస మాట్లాడుతూ.. అర్హులైన యువత ఓటు హక్కు పొందే విదంగా గ్రామాల్లో రాజకీయ పార్టీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటరు కార్డులో పేరు ఉండి చనిపోయిన వారు.. ప్రాంతం మారిన వారి ఓట్లు, పెళ్లి చేసుకున్న వారి ఓట్లు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం తొలగించబడతాయని, ఓటరు లిస్టులో నిర్వహణలో ఏలాంటి లోపాలు ఉన్న రాజకీయ పార్టీల నాయకులు అధికారుల దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఓటరు లిస్టులో నిర్వహణలో అధికారులు ఏలాంటి తప్పిదాలకు తావులేకుండా చూడాలన్నారు.ఎన్నికలు విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య,డిటి రాజిరెడ్డి,సంతోష్,అనిల్ కుమార్, నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, పిసిసి డెలికేట్ మెంబర్ ముంగిశిమారయ్య, బిఆర్ఎస్ నాయకులు బొల్లంరవి, రాముడు,సిపిఎం నాయకులు కొండేటి శ్రీను, బిజెపి నాయకులు కేవిటి ,తదితరులు, పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ల పంపిణి

**వలిగొండ మార్చి 18(ప్రజాజ్యోతి న్యూస్):**



మండలంలోని ఆరూర్లోని ప్రభుత్వ పాఠశాలలో 2007-2008 వ సంవత్సరం 10 వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సౌజన్యంతో 6 వ తరగతి నుండి 10 వ తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ లు, కంపాక్స్ బాక్స్ లు, పెన్నులు మంగళవారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బోల్ల కృష్ణ,వేముల అనిల్ కుమార్,బత్తిని సతీష్,చాడ స్వామి, రచ్చ నరేష్ ,సుక్క గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన

# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న



**తుంగతుర్తి, మార్చి 18, (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో ఫాసిస్టు ప్రభుత్వం పోయి ప్రజా పాలన వచ్చిందని అందులో భాగంగానే దశాబ్ద కాలంగా ఏబిసిడి వర్గీకరణ తోపాటు బీసీల కుల గణన చేపట్టడం హర్షించదగ్గ విషయమని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... అసెంబ్లీ సమావేశాల్లో ప్రజాస్వామ్య బద్ధంగా బీసీలకు రావలసిన 42 శాతం రిజర్వేషన్ గురించి ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడు కూడా పట్టించుకోలేదని కేవలం ప్రజా ప్రభుత్వం పట్టించుకోవడంతో బీసీల కల సాకారమైంద న్నారు. అంతేకాక దశాబ్దాల కాలంగా అన్ని రంగాల్లో మాదిగలకు ఎస్సీ వర్గీకరణ లేకపోవడంతో తీవ్ర అన్యాయం జరిగిందని సుప్రీంకోర్టు ఆదేశాలు రాగానే దేశంలో ఒక తెలంగాణ రాష్ట్రం మాత్రమే స్పందించి ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా మంత్రివర్గ ఉప సంఘం ఆమోదం తెలపడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. బీసీ ఎస్సీ కులాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోటే సాధ్యమైతుందని అన్నారు. ఇటీవల తుంగతుర్తిలో శాసనసభ్యులు బంధువుల సామేలు ఆధ్వర్యంలో నిర్వహించిన కృతజ్ఞత సభకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనకల్ మండల పరిధిలోని మిరియాల లో కాంగ్రెస్ కార్యకర్త ఎదుగుదలను చూసి ఓర్వలేక హత్య చేయడం అమానుషమన్నారు. ఈ విషయంపై హత్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై శాసనసభ్యులు మందుల సామేలు శాసనసభలో ప్రస్తావించడంతో పాటు నిందితులను కఠినంగా శిక్షించాలని కోరడం పట్ల ఆయన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## మాట నిలుపుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు



**నడిగూడెం, మార్చి 18 ,ప్రజా జ్యోతి:.** 30 సంవత్సరాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్గీకరణ చేయడానికి ఎస్సీ వర్గీకరణ కమిటీకి నాయకత్వం వహించిన ఉత్తంకుమార్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుతూన్న సందర్భంగా మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ భారతదేశ రాజకీయాల్లోని ఉత్తంకుమార్‌రెడ్డి ఓనీతి నిజాయితీ ,నిబద్ధతగల వ్యక్తి అని, ఎంతో అపారమైన రాజకీయ అనుభవం గల వ్యక్తి ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీకి చైర్మన్ కావడం మాదిగ మరియు ఉప కులాల అదృష్టమని అన్నారు. మరియు అందుకు సహకరించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి యావత్ మాదిగ జాతి రుణపడి ఉంటుందని , వర్గీకరణ విషయంలో దూరదృష్టి కలిగిన మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి కమిటీ చైర్మన్గా ఉండడం మూలంగానే ఇది సాధ్యమైందని ఇట్టి చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్న కాంగ్రెస్ పార్టీకి మాదిగ జాతి ఎన్నంటి ఉంటుందని అన్నారు, కోదాడ స్థానిక శాసనసభ్యులు పద్మావతి రెడ్డి గారి సహకారం మరువలేనిదని అన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్‌కు వినతి



**నిడమనూరు, మార్చి18(ప్రజాజ్యోతి):** నిడమనూరు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కమిటి సభ్యుడు కొండేటి శ్రీను అన్నారు. మంగళవారం నిడమనూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ కు పలు ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిడమనూరు మండలంలోని సూరేపల్లి, ముకుందాపురం, రేగులగడ్డ, ఊట్కూరుతో పాటు పలు గ్రామాల్లో భూమిని కొనుగోలు చేసి నేటికి పేదలకు పంపిణీ చేయలేదన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్యం అస్థవ్యస్థంగా ఉందని పారిశుద్యంపై అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకునేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హమిని అన్ని గ్రామాల్లో ప్రారంభించి కనీస వేతనం అందేవిధంగా చూడాలని కోరారు.వేసవిలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. వరి కోతలు ప్రారంభం కావడంతో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సకాలంలో మొదలు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, కోమండ్ల గురువయ్య, మలికంటి చంద్ర శేఖర్, కుంచె శేఖర్, తోటపల్లి బాల నారాయణ, వెంపటి మహేష్, వింజమూరి పుల్లయ్య, తదితరులు, పాలోన్నారు.

## కొనసాగుతున్న మొండి బకాయిదారుల ఆస్తుల జప్తు



**మిర్యాలగూడ,మార్చి 18, (ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో ఆస్తిపన్ను మొండి బకాయిదారులపై మున్సిపల్ అధికారుల దాడులు కొనసాగుతు న్నాయి.పన్ను చెల్లించని దుకాణాలను అధికారులు, సిబ్బంది పోలీసు బందో బస్తూ మధ్యమంగళవారం సీజ్ చేశారు. పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద దుకాణదారుడు బి. సైదా నాయక్ రు. 2.90లక్షలు రెండు సంవత్సరాలుగా బకాయి ఉండగా రెడ్ నోటీస్ పది రోజుల క్రితం ఇవ్వగా చెల్లించక పోవడంతో తాళలు వేసేందుకు యత్నించడం తో వాగ్వదానికి దిగారు. పోలీసులు కల్పించుకొని సీజ్ వేశారు. అదేవిధంగా సాగర్ రోడ్డులోని టాప్ షాప్ యజమాని రెండు సంవత్సరాలుగా రూ. 2,29,860లు బకాయి ఉండగా సీలు వేశారు. అదేవిధంగా హౌసింగ్ బోర్డు కాలనీలోని దుకాణ సముదాయంలో 6దుకాణాలు రూ.6,60,465లు బకాయి ఉండగా సీలు వేశారు.ఈ కార్యక్ర మంలో మునిసిపల్ కమీషనర్ఎండి.యూసుఫ్, రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ నగర్ లో పారిశుధ్యాన్ని మెరుగు పర్చాలి...!

### సీపీఎం ఆధ్వర్యంలో సర్వే



**మిర్యాలగూడ, మార్చి 18,(ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ నగర్ లో మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చాలా మందికి సొంత ఇండ్లు లేవని, పెన్షన్ రావటం లేదని, రేషన్ కార్డులు కావాలని సర్వే దృష్టికి తెచ్చారు. కాలనీలో వ్యర్థ పదార్థాలు, చెత్త చెదారం పేర్కొనిపోయి పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని దీనివల్ల దోమ ఈగలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్య ఫాలౌ అవుతున్నారని సీపీఎం వన్ టౌన్ కార్యదర్శి డా. మల్లు గౌతమ్ రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. ఇరుకైన ఇండ్లలో కాలం వెళ్లదీస్తూన్నారని వెంటనే పేదలకు సొంత ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వార్డులో ప్రతిరోజు మురికాలువలను శుభ్రం చేసి, చెత్త చెదారం లేకుండా పారిశుధ్యని మెరుగుపరచాలని కోరారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి నాయకులు మనుల అరుణ, గోవర్ధనా, శాఖ కార్యదర్శి ఏసు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయమే సోపానంగా...

# దూసుకుపోతున్న విశ్వాస్

### 3 అధ్యాపక కొలువులకు ఎంపిక



**మిర్యాలగూడ, మార్చి 18,(ప్రజాజ్యోతి):** రాసిన ప్రతి పరీక్షలో విజయమే సోపానాలుగా దూసుకుపోతున్నాడు మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామానికి చెందిన కంచుగట్ల విశ్వాస్. గ్రామానికి చెందిన కంచు గట్ల మల్లయ్య, రామకోటమ్మల చిన్న కుమారుడైన విశ్వాస్ చిన్నతనం నుండి చదువుల్లో ముందుండేవాడు. పాఠశాల విద్యాభ్యాసం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ముగిసింది. జరిగిన పరీక్షలలో మంచి మార్కులు సాధించి గురుకుల జూనియర్ లెక్చరర్ గా, గురుకుల ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ ఎంపికయ్యాడు. గురుకుల లెక్చరర్ గా బైరాగి గూడా నిశిత క్యాంపస్ లో పనిచేస్తుండగా, ఇటీవల విడుదలైన ఫలితాలలో ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జూనియర్ లెక్చరర్ గా కొలువులో చేరాడు. విశ్వాస్ ప్రతిభ పై గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



## శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు

**నిడమనూరు, మార్చి18 (ప్రజాజ్యోతి):** నిడమనూరు మండలం బంకాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకట్ నగర్ గ్రామ శివారులోని వెలసి ఉన్న శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో గ్రామస్థులు మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాలియా మాజీ మార్కెట్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి పూజలో పాల్గోని అమ్మవారికి పట్టువస్త్రలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తరి నాగయ్య, ప్రసాద్, శ్రీను, కొండల్, శంకర్, కొండలు, సత్యం, యాదగిరి తదితరులు పాల్గోన్నారు.

## రైతులకు రుణమాఫీ చేయాలి:జిట్టా నగేష్



**చిట్యాల మార్చి 18(ప్రజా జ్యోతి)**
రైతులకు రుణ మాఫీ చేసి, ప్రభుత్వం రైతు భరోసా కల్పించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా డిమాండ్ చేశారు.చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో మంగళవారం నాడు సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఎండిపోయిన వరి పొలాలు పరిశీలించి, రైతులను కలిసి వివరాలు తెలుసుకున్నారు.వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ పెరిగి, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి రైతుల పెట్టుబడి రేట్లు బాగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి, వడ్డీ డబ్బులు తెచ్చి వరి పొలాలు ఎండిపోతున్న పరిస్థితులు గమనించిన రైతులు బోరు బావులు ఎక్కువ గా త్రవ్వి ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, రైతులకు రుణ మాఫీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, రైతు సంఘం మండల అధ్యక్షులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, లడే రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు దేశబోయిన లింగస్వామి,సాపిడి ఆంజనేయులు,మురాల అంజయ్య, శ్రీను, నర్సింహా, అంజయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొట్టిన లారీ

**యువకుడు మృతి, పలువురికి గాయాలు**



**మిర్యాలగూడ, మార్చి 18,( ప్రజాజ్యోతి) :**
వేగంగా వెళ్తున్న లారీ అదుపుతప్పి ఆటోను ఢీకొట్టడంతో యువకుడు మృతి చెందగా, డ్రైవర్‌కు తీవ్రగాయాలయిన సంఘటన మంగళవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ శివారులోని సాంబశివ రైస్‌మిల్లు సమీపంలో జరిగింది.




అడవిదేవులపల్లి మండల కేంద్రానికి చెందిన కాటం ఆంజనేయులు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. సాయంత్రం కుటుంబీకులతో పాటు మిర్యాలగూడలోని లారీ అసోసియేషన్ కార్యాలయం నుంచి ఓ యువకుడిని ధీరావత్ తండా క్రాస్‌రోడ్డు వద్ద దించేందుకు వెళ్లాడు. క్రాస్‌రోడ్డు వద్ద ఆటో నిలుపుతుండగా వేగంగా దూసుకొచ్చిన లారీ వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో ఆటో బోల్తాపడి అందులో ప్రయాణిస్తున్న బీహార్‌కు చెందిన కృష్ణకుమార్ (22) తీవ్రగాయాలై ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. ఆటో డ్రైవర్ఆంజనేయులుతోపాటు అతడికుటుంబీలకు గాయాలయ్యాయి. క్షతగా త్రులను చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

# అధ్యక్షా... మా సమస్యలు ఆలకించండి...!

**నిధులిచ్చి ఆదుకోండి...**

**నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధిపై అసెంబ్లీలో గళమిప్పిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**



**మిర్యాలగూడ, మార్చి 18,( ప్రజాజ్యోతి):**
తెలంగాణ అసెంబ్లీ సమా వేశాలలో మిర్యాలగూడ నియోజక వర్గ సమస్యలు అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ అర్ ) తన గళం వినిపిం చాడు.ఆయన మాట్లాడు తూ తనకు ఈరోజు ఇక్కడ నిల్చునే ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి, మిర్యాలగూడ నియోజక వర్గ ప్రజలకు, కార్యకర్తలకు బి ఎల్ ఆర్ బ్రదర్స్ కు పేరు పేరున పాదాభివంద నాలు తెలియజేశారు. మొట్టమొదటిసారిగా ఎన్నికైన తాను అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్నానని ప్రభుత్వం సహకారం అందించాలని కోరుతూ నియోజకవర్గ సమస్యలను సభ దృష్టికి తీసుకుపోయారు. మిర్యాలగూడ పట్టణం లోని ఏరియా హాస్పిటల్ దాదాపు 80 శాతం పూర్తయిందని,మిగిలిన పనులు కూడా వేగవం తంగా పూర్తయ్యేందుకు నిధులు ఇచ్చి ప్రభుత్వం సహకరించాలి అనికోరారు.

దామరచర్ల మండల పరిస ర గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి నిర్మించాల న్నారు. మిర్యాలగూడ ఆసియా ఖండంలోనే అత్యధిక రైస్ మిల్స్ ఉన్న పారిశ్రామిక ప్రాంతం కావున పట్టణానికి, పరిశ్రమలకు వేరు వేరుగా కరెంట్ సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. మిర్యాలగూడ నియోజక వర్గంలో అత్యధికంగా గిరిజన తండాలు ఉన్నా యని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి వారికి అండగా ఉండాలని కోరారు.మిర్యాలగూడ నియోజకవర్గంలో పంట పొలాలకు సాగునీరు అందక రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, ఏప్రిల్ 15 వరకు ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలని కోరారు. దామరచర్ల, అడవి దేవులపల్లి మండలాల లలో అటవీ ప్రాంతంలో నివసిస్తున్న పోడు రైతులకు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న గత కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టాలు ఇచ్చారు కానీ ఇప్పటివరకు మళ్లీ వారిని ఎవరు పట్టించుకోలేద న్నారు .అక్కడే పోడు వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్న రైతులకు భూమాత ప్రాజెక్ట్ ద్వారా పట్టాలు అందజే యాలని కోరారు. దామరచర్ల,అడవిదేవులపల్లి మండలాల్లో చెంతనే నదులు ఉన్నప్పటికీ అక్కడి ప్రజలు త్రాగు నీరు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని,ఈ వేసవి కాలంలో ఆ సమస్య మరింత అధికం అయ్యేలా ఉందని వారికి త్రాగు నీటిని అందించేందుకు ప్రత్యేక నిధుల తో ఏర్పాట్లు చేయాలని కోరారు.మిర్యాలగూడ పట్టణంలోని రోడ్ల నిర్మాణానికి ప్రత్యేకంగా ఎస్ డి ఎఫ్ ఫండ్స్ మంజూరు చేయాలన్నారు. కృష్ణ మూసీ నదుల సంగమ క్షేత్రమైన వాడపల్లి లో ఎన్నో ఏళ్ల చరిత్ర, పురాతన ప్రాశస్త్యం కలిగిన ప్రసిద్ధి దేవాలయాలు ఉన్నాయని,రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎంతోమం ది భక్తులు ఆ దేవాలయా లను సందర్శించుకునేం దుకు వస్తుంటారు కావున ఆ దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిం చాలని కోరారు. సాగునీరందిని ఆయకట్టు చివరి భూములకు ప్రతీ ఎకరాకు నీరు అందించేం దుకు ఏర్పాటు చేసిన 4 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యే విధంగా నిధులు కేటాయించి ఆదుకోవాలని అన్నారు. పలు గ్రామాలు,తండాలను అనుసంధానిస్తూ ఆర్ అండ్ బి లింక్ రోడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, మిర్యాలగూడ పట్టణానికి మంజూరు అయిన నాలుగు నూతన ఫ్లైఓవర్స్ నిర్మాణ పనులకు నిధులు కేటాయించి పనులు వేగవంతంగా ప్రారంభించా లని కోరారు.ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న గిరిజనుల ఇబ్బంది పరిష్కరించేందుకు వాడపల్లి , గణేష్ పాడ్ ల మధ్య మూసీ నదిపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలో ఇళ్లులు , భూములు, కోల్పోయిన గ్రామస్థులకు, రైతులకు ఆర్ అండ్ ఆర్ బాధితులకు త్వరగా ఉద్యోగ నియామక పత్రాలు అందజేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సభ దృష్టికి తీసుకువెళ్లారు.

## సమయోచిత, దృఢమైన ఆర్థిక వ్యూహాలతోనే సమాజ పురోభివృద్ధి సాధ్యం

**- గుల్బర్గా విశ్వవిద్యా లయ ప్రొఫెసర్ వాసుదేవ్ సెడెం**




**మిర్యాలగూడ, మార్చి 18,(ప్రజాజ్యోతి):**
సమయోచితమైన, దృఢమైన ఆర్థిక వ్యూహాల తోటే సమాజ పురోభివృద్ధి సాధ్యమవుతుందన్నారు గుల్బర్గా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ వాసుదేవ్ సెడెం. పట్టణంలోని కె.ఎన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన రెండురోజుల జాతీయ సదస్సు చివరిరోజైన మంగళవారం ప్రిన్సిపల్ ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అర్థశాస్త్రం కేవలం శాస్త్రం మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి జీవితంతో ముడిపడి ఉందన్నారు. కేవలం విద్య గానే కాకుండా ఆర్థిక వ్యూహాలతో దృష్టితో సమాజాన్ని మరింత ముందుకు నడిపించేందుకు అర్థశాస్త్రం ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. ఈ సేమినార్ ద్వారా మనం ఆర్థిక దృష్టితో కొత్త దారులను, సూత్రాలను, ఆలోచనల్ని సమర్థవంతం గాఆవిష్కరించగలి గామని, ప్రారంభంలో మనం ఆర్థిక సూత్రాలపై వివిధ అంశాల ను, సవాళ్లను మరియు ప్రపంచ ఆర్థిక పరిస్థితులపై లోతైన చర్చలు జరిపామ ని, మనం చేసిన అధ్యయ నం, అన్వేషణ, మరియు చర్చలు మనకు కొత్త జ్ఞానం మరియు అవగా హన ఇచ్చాయని తెలియ జేసారు.మనం నేడు పొందిన ఈ విజ్ఞానం, మనలో నూతన ఆలోచనలను రేకెత్తించి, వాటిని అనుసరించగలిగితే మన జీవితాలకు, సమాజానికి, మరియు ఆర్థిక రంగానికి ఎంతో ప్రయోజనకరంగా మార్చుకోగలమన్నారు. ఈ బాధ్యత మనపై ఉందని మరొక ప్రొఫెసర్ అన్నా సాగర్ సూచించారు.ఈ సదస్సు ఒక మంచి పరిణా మంతో ముగిసింది. పలు అధ్యయనాల ద్వారా, దృఢమైన ఆర్థిక విధానాలు,వాటి ప్రభావం ప్రజలపై ఎలా ఉంటుందో, అత్యంత సమయోచిత మరియు వ్యూహాత్మక ఆర్థిక చర్చలు సాగాయన్నారు. ఈ సదస్సు లో భాగస్వామ్యం చేసిన ప్రతిభావంతులైన వ్యక్తులు, మరియు వారి పరిశోధనలు, దేశవ్యాప్తం గా ఆర్థిక వ్యూహాలకు నూతన దిశలను సూచించాయన్నారు నిర్వాహకులు.ఈ ముగింపు సమావేశంలో అనేకమంది వక్తలు, విద్యార్థులు అర్థశాస్త్రంపై పత్రసమర్పణచేసారు.కార్యక్రమం చివరలో ఈ రెండురోజులకు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసిన మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారికి,సెమినార్ కిట్ దాతలైన రాపోలు భాస్కర్ కి సెమినార్ సమవయకర్త డా. నరేష్ ప్రత్యక కృతజ్ఞతలుతెలియజేసారు.ఈ ముగింపు కార్యక్రమం లో మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి , మునిసిపల్ కౌన్సిలర్లు, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,

# ఊసరవెల్లి రాజకీయాలు మానుకో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## ఎంజెఫ్ జిల్లా అధికార ప్రతినిధి దేవపంగుబాబు మాదిగ



**మఠంపల్లి, మార్చి 18 ప్రజా జ్యోతి:**సుప్రీం కోర్టు ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికి దానిని అమలు చేయకుండా గ్రూప్ 1,2,3 ఫలితాలు వెల్లడించి ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ జారిచేయడం సుప్రీంకోర్టు ను దిక్కరించటమేనని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్నారని మాదిగ జర్నలిస్టల ఫోరమ్ జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు మాదిగ అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు జరుగుతున్న రిలేనిరాహార దీక్షలు మంగళవారం తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి.ఇట్టి దేక్షలకు ఎంజెఫ్ జిల్లా,నియోజకవర్గ,మండల కమిటీలు సంఘీభావం తెలిపి దీక్షలో భాగస్వాములయ్యారు.ఈసందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి మాదాసు గోపి మాదిగ,ఎంజెఫ్ జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ ఎంజెఫ్ హుజుర్ నగర్ నియోజకవర్గఅధ్యక్షులు బయ్యారపు రవీంద్ర మాదిగ లు మాట్లాడుతూ అసెంబ్లీలో ఎస్సి వర్గీకరణ పై చర్చ జరుగుతుండగానే గ్రూప్స్ ఫలితాలు వెల్లడించడమే కాక అవమానించడమే అని అన్నారు.ఎస్సి వర్గీకరణ అమలువిషయంలో మాదిగల సత్తా పాలక ప్రభుత్వానికి చూపుతామన్నారు.ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంజెఫ్ మండల అధ్యక్షులు పల్లె సుధాకర్,చిలక సైదులు,ఎంఎస్పి మండల అధ్యక్షులు కస్తాల వెంకటేశ్వర్లు,పిఏసిఎస్ మాజీ చైర్మన్ దైద రాయేలు,ఎంఆర్పిఎస్ మండల సీనియర్ నాయకులు కుర్రి శ్రీను,చిన్నపంగు నరేందర్,మంద రమేష్,ఎంఆర్పిఎస్ మఠంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కూరాకుల సైదులు,కూరాకుల నర్సయ్య,కొత్తపల్లి గణేష్,పొట్టేపంగు అశోక్,కుర్రి నాగేశ్వరరావు,గుండెపంగు సైదులు,గుండెపంగు సురేష్,ఉబ్బపల్లి శ్రీను,గుండెపంగు కృష్ణయ్య,అశోక్,మాదిగ ఉద్యోగుల సమాఖ్య మండల నాయకులు అమరారపు దేవబిక్షం,మేడి బుంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు రమాదేవి కుటుంబానికి మిత్రుల ఆర్థిక సాయం



**ఆత్మకూర్ ఎం మార్చ్ 18(ప్రజా జ్యోతి):**ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన గుర్రం నారాయణ కూతురు సూర్యపేట జిల్లా తుంగతుర్తి మండలం గానుగు బండ వాస్తవ్యురాలు యలగందుల రమాదేవి గుండెపోటుతో అకస్మాత్తుగామరణించారు. ఈ విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు రమాదేవి తో కలిసి పదవ తరగతి చదివిన స్నేహితులు రమాదేవి పిల్లలు ఉదయ్ సాయిని. నిహారిక ని దగ్గరకు తీసుకొని ఓదార్చారు. అనంతరం 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మృతురాలు రమాదేవి పదవ తరగతి స్నేహితులు మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో కుటుంబ సభ్యులను బంధుమిత్రులను స్నేహితులను వదిలి వెళ్లడం చాలా బాధాకరం అని ఆమె అత్మకి శాంతి చేకూరాలని భగవంతున్ని వేడుకున్నారు.భవిష్యత్ లో మా స్నేహితురాలు రమాదేవి పిల్లలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో 2001సం బ్యాచ్ పదవ తరగతి స్నేహితులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం: బండ జహంగీర్

## -విలేకరులతో మాట్లాడుతున్న బండ జహంగీర్



**ఆలేరు, మార్చి 18, (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు అబద్ధపు హామీలు ఇచ్చి మోసం చేసిందని, గెలిచిన వెంటనే ప్రతీ వికలాంగుడికి రూ.6,000 పెన్షన్ అందిస్తామని చెప్పి ఓట్లు వేయించుకున్న తర్వాత పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందని వికలాంగుల సంఘం నాయకుడు బండ జహంగీర్ విమర్శించారు.మంగళవారం ఆలేరు పట్టణంలో నిర్వహించిన వికలాంగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా పెన్షన్ పెంచకపోవడం విడ్డూరమని అన్నారు. ప్రస్తుతానికి ప్రతి వికలాంగుడికి రూ.30,000 పెన్షన్ బకాయి పడిందని, వెంటనే ఆ మొత్తాన్ని చెల్లించి, రూ.6,000 పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వాగ్దానాలను నిలబెట్టుకోకపోతే, భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి పెద్దఎత్తున ఉద్యమించేందుకు సిద్ధమని హెచ్చరించారు. కాంగ్రెస్ మోసాన్ని బహిరంగపరచి, తమ హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వికలాంగుల మండల నాయకులు సిలివేరు విజయకుమార్, ఆరే ఉదయ్, శివరాత్రి ఉప్పలయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్ట్ లు అప్రజాస్వామికం

**తెలంగాణ ఉద్యమ కారుడు,**

**బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్**



**కోదాడ టౌన్ ,మార్చి 18 (ప్రజాజ్యోతి):**కొలువులు ఇవ్వడానికి చాతగాని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి, యువజన సంఘాలను అక్రమంగా అరెస్టులు చేసి అడ్డుకుంటుందని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్ అన్నారు. మంగళవారం కోదాడలో టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం విద్యార్థుల నాయకులను అరెస్టు చేయడం ఇది అప్రజా స్వామికం, నిరంకుశ పాలనకు, ప్రభుత్వ, పాలకుల చేతగాని తనానికి నిదర్శనం అని ఆయన అన్నారు. అక్రమ అరెస్టులను, ప్రభుత్వ మరియు పాలకుల వైఖరిని, ఖండిస్తున్నాము అన్నారు. ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా , ఉద్యోగాలు భర్త చేయకుండా కాలయాపన చేస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని తెలిపారు. అక్రమ అరెస్టుతో, ఉద్యమాన్ని ఆపలేరని తెలిపారు. అరెస్ట్ ఐన వారి లో ఆసిఫ్,నసీర్,రాహుల్, వంశీ,ప్రభు,హేమంత్ గాని తదితరులు వున్నారు.

# పదవ తరగతి విద్యార్థులకి ఘనంగా వీడ్కోలు

## విద్యార్థులకు పరిక్షా సామాగ్రి అందజేత



**చిట్యాల మార్చి 18(ప్రజా జ్యోతి):**దచిట్యాల మండలం ఏలికట్టే గ్రామము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాంభూపాల్ మాట్లాడుతూ కష్టపడి చదివి పదవ తరగతి లో నూరు శాతం ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు ఉపాధ్యాయులు డి వెంకన్న పరీక్ష సామాగ్రిని అందచేశారు.ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు యస్.రవి, పి.వెంకన్న,బి. రామ్మోహన్,పి.క్రిష్ణా రెడ్డి,సిహెచ్ వి ఎన్ చారి తదితరులు పాల్గొన్నారు.ద

# ఈ నెల 20న ఎమ్మెల్సీ సన్మాన కార్యక్రమం

**చిట్యాల మార్చి 18(ప్రజా జ్యోతి)**




ఇటీవల తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యునిగా ఎన్నికైన సిపిఐ పార్టీ నాయకులు నెల్లికంటి సత్యం నల్గొండకు విచ్చేయుచున్న సందర్భంగా ఈనెల 20న మగ్గంభవన్లో ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి సిపిఐ కేంద్ర కమిటీ సభ్యులు పల్లా వెంకటరెడ్డి హాజరవుతున్నారు అలాగే చిట్యాల మండలం నుంచి సిపిఐ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని మండల కార్యదర్శి ఎం డి అక్బర్ తెలిపారు.

# కేంద్రం మెలికతో చిక్కు ఇందిరమ్మ ఇండ్లకు గ్రహణం

**-పథకంలో గ్రామీణ ప్రాంత అర్హుల జాబితాపై కేంద్రం మెలికఆవాస్ యోజన నిధుల మంజూరీపై కొత్త పేచీ**

**-తాము రూపొందించిన యాప్ తో మళ్లీ సర్వే చేయాలని షరతు-ఇప్పటికే 30 లక్షల దరఖాస్తులు స్వీకరించిన రాష్ట్ర ప్రభుత్వం**

**-20 లక్షల మంది అర్హులుగా నిర్ధారణ.. జాబితా సిద్ధం**



**నిడమనూరు, మార్చి 18(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లకు గ్రహణం పట్టుకున్నది. ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆ ఇండ్ల నిర్మాణాలకు కేంద్రం మోకాలడ్డుతున్నది. ఇప్పటికే ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం నిధులపై భారీ ఆశలు పెట్టుకున్నది. కానీ లబ్దిదారుల ఎంపిక విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం, చేపట్టిన ప్రక్రియను కేంద్రం అంగీకరించడం లేదు. దీంతో రాష్ట్రంలో పేదల ఇళ్లకు సంబంధించిన ఇందిరమ్మ పథకం అమలు విషయంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మళ్లీ పేచీ నెలకొంది. గ్రామీణ ప్రాంత ఇళ్లకోసం అందిన సుమారు 30 లక్షల దరఖాస్తులపై సర్వే చేసిన రాష్ట్ర ప్రభుత్వం..23 లక్షల దరఖాస్తుదారులను అర్హులుగా గుర్తించి, జాబితా సిద్ధం చేసింది. ఆ దరఖాస్తులను కేంద్ర ప్రభుత్వానికి అందజేసింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వేను తాము పరిగణనలోకి తీసుకోబోమని.. తాము రూపొందించిన మొబైల్ అప్లికేషన్ ఆధారంగా మళ్లీ సర్వే చేసి వివరాలు అందజేయాలని కేంద్రం తేల్చిచెప్పింది. దీనితో కంగుతినడం రాష్ట్ర ప్రభుత్వం వంతు అయింది. అన్ని లక్షల దరఖాస్తులకు సంబంధించి కేంద్ర యాప్ తో మళ్లీ సర్వే చేయటం ఇప్పటికిప్పుడు అయ్యే పనికాదు. మరోవైపు ప్రభుత్వం ఇప్పటికే ఇళ్ల నిర్మా ణాన్ని ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు అందితే.. లభి దారులకు మొదటి విడత సొమ్ము అందజేసేందుకు సిద్ధ మైంది. అలాంటిది కేంద్రం పెట్టిన మెలికతో గందరగోళం మొదలైంది. ఇదిలావుంటే.. దాదాపు పుష్కర కాలం తర్వాత రాష్ట్రంలో మళ్లీ ఇందిరమ్మ పేరుతో పేదల ఇళ్ల నిర్మా ణానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. వచ్చే నాలుగేళ్లలో దాదాపు 20 లక్షల ఇళ్లను నిర్మిం చాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో వీలైనన్ని నిధులను కేంద్రం నుంచి పొందాలని నిర్ణయించింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద 20 లక్షల ఇళ్లను మంజూరు చేయాలని కోరింది. ఎన్ని ఇళ్లు మంజూరు చేస్తుందనేది కేంద్రం ఇప్పటివరకు స్పష్టం చేయలేదు. పైగా ఒక్క ఇల్లు కూడా అనర్హుల చేతికి అందకూడదని, కేంద్రం ఖరారు చేసిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, అనర్హులకు ఇళ్లు మంజూరు చేసినట్టు తేలితే నిధులు ఇవ్వబోమని షరతులు పెట్టింది. దీనికి అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వం.. అక్రమాలకు తావు లేకుండా చూడాలని అధికారులను అప్రమత్తం చేసింది. కానీ సర్వే విషయంలోనే ఇప్పుడు చిక్కు వచ్చింది.

**-కేంద్రం రూపొందించిన యాప్ తో మళ్లీ సర్వే..**

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లకోసం ప్రభుత్వానికి దాదాపు 30 లక్షల దరఖాస్తులు అందాయి. కేంద్ర ప్రభుత్వం ఖరారు చేసిన పరిశీలన అంశాల ఆధారంగా అధికార యంత్రాంగం ఇటీవలే దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసింది. ఈ క్రమంలో 23 లక్షల మందిని అర్హులుగా గుర్తించింది. ఇందులో 19.50 లక్షల మంది సొంత జాగా ఉన్నవా రుకాగా.. మూడున్నర లక్షల మంది సొంత భూమి లేనివారు ఉన్నారు. రాష్ట్రం తాజాగా ఈ వివరాలను కేంద్రానికి అందజేసి నిధులు మంజూరు చేయాలని కోరింది. అయితే తాము రూపొందించిన మొబైల్ అప్లికేషన్ ఆధారంగా ఈ సర్వే జరగనందున పరిగణనలోకి తీసుకో బోమని, ఆ మొబైల్ యాప్ ద్వారా మళ్లీ సర్వే చేసి వివరాల జాబితా సమర్పించాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కేంద్రం ప్రామాణికంగా నిర్ధారించిన అంశాలనే పరిగణనలోకి తీసుకుని సర్వే చేశామని, వివరాల్లో ఎలాంటి తేడా ఉండదని.. దీన్ని గుర్తించి ఆ జాబితాను కేంద్ర ప్రభుత్వ యాప్ తో అనుసంధానించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. అయినా కేంద్రం ససేమిరా అంటోంది. దరఖాస్తుల్లో బ్యాంకు ఖాతా, ద్విచక్ర వాహనాలు, పన్ను చెల్లింపు వంటి వివరాలేవీ లేవని, అవి లేకుండా జాబితా తీసుకోబోమని స్పష్టం చేసినట్టు తెలిసింది. ఇవి పెద్దగా తేడా చూపే అంశాలు కాదని, ఇళ్లను మంజూరు చేసేనాటికి ఆ వివరాలను కూడా అప్లోడ్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ కోరినట్టు తెలిసింది. కేంద్రం సానుకూలంగా స్పందించి నిధులు ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావంతో ఉన్నా... కేంద్రం నుంచి ఇంకా

ఎలాంటి స్పష్టత రాలేదు. కేంద్రం కరుణించకపోతే ప్రభుత్వంపై భారం పట్టణ ప్రాంత ఇళ్లకు కేంద్రం యూనిట్ కాస్ట్ను రూ.లక్షన్నరగా ఖరారు చేసింది. దీనితో వీలైనన్ని ఎక్కువ ఇళ్లను పట్టణ ప్రాంత ఖాతా కింద పొందాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అయితే దేశవ్యాప్తంగా మంజూరు చేసే పట్టణ ప్రాంత ఇళ్లలో 4 శాతాన్ని తెలం గాణకు ఇస్తామని కేంద్రం స్పష్టం చేసింది. ఇది చాలా తక్కువని, సంఖ్య మరింత పెంచాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరింది. కానీ స్పష్టత రావాల్సి ఉంది. ఇక గ్రామీణ ప్రాంత ఇళ్లకు సంబంధించి యూనిట్ కాస్ట్ రూ.73 వేలుగా ఉంది. ఈ నిధులన్నా పొందుదామంటే కేంద్రం పెట్టిన మెలిక కలవరపెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించింది. కేంద్రం నుంచి సాయం అందని పక్షంలో మొత్తం నిధులను రాష్ట్రమే భరించాల్సి వస్తుంది. అది పెద్ద భారంగా మారుతుందని అధికారవర్గాలు పేర్కొంటున్నాయి.

# ఆరు గ్యారంటీలతోపాటు ప్రజలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్




**తుంగతుర్తి మార్చి 18 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజలను ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాసు అన్నారు. ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాటలో భాగంగా వివిధ గ్రామాలలో సర్వే నిర్వహించి ప్రజల యొక్క సమస్యలను తెలుసుకున్నాక మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష లు నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... ప్రజలు అనేక రకాలైన సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని గ్రామాలలో అంతర్గత రోడ్లు రేషన్ కార్డులు,పింఛన్లు, మహాలక్ష్మి పథకం ద్వారా 2500 రూపాయలు, గ్యాస్ సిలిండర్ కు 500 రూపాయలు, ఇవికాక రైతు భరోసా బోనస్ ఇలాంటివి ప్రజలకు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీటిని అమలు చేసి సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. తుంగతుర్తి ప్రాంతంలో ఎస్సారెస్పీ కాలువ ద్వారా వారబంది ప్రకారం నీళ్లు అందిస్తామని చెప్పడం ద్వారా అనేకమంది రైతులు వరి వేసుకోవడం జరిగిందని,నీరు సరిగా రాకపోవడం ద్వారా పంట పూర్తిగా ఎండిపోయినందున సర్వే జరిపించి పంట ఎండిపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయలు ఇవ్వాలని తమ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రభుత్వం అనేక రకాల సంక్షేమాలు చేస్తామని చెప్పినందున ప్రజలు ఎంతో ఆశతో వాటికోసం ఎదురుచూస్తున్నారని అన్నారు ఇళ్ల స్థలాలు లేనివారికి స్థలాలు ఇప్పించి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని కోరారు.అనేక గ్రామాలలో గ్రామ సర్పంచులు లేని కారణంగా గ్రామంలో ఉన్న పెండింగ్ సమస్యలు ఇబ్బంది ఏర్పడుతున్నందున వెంటనే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ, మండల కమిటీ సభ్యులు పల్లా సుదర్శన్, దేవరాజు,ముత్తయ్య, బోనాల వెంకన్న, ఉప్పుల సోమయ్య, యాదగిరి గడ్డం ఎల్లయ్య,నారాయణ,నాగయ్య, సులేమాన్,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి నేతల ముందస్తు అరెస్ట్




**ఆత్మకూర్ ఎం మార్చ్ 18(ప్రజా జ్యోతి):** ఉస్మానియా యూనివర్సిటీ లో ప్రభుత్వ ఆంక్షలను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్వి తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం కి వెళ్లకుండా తెల్లవారుజామున నుండి మండలం లో విద్యార్థి విభాగం నాయకులు ను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా కో ఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల హక్కులను కాల రాస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉస్మానియా యూనివర్సిటీ మీద కక్ష పూరతంగా వ్యవహారిస్తునది అని రాష్ట్రము లో కనీసం విద్యా శాఖ మంత్రి ని నియమించే పరిస్థితి లేదని దాని వలన పర్యవేక్షణ లేక విద్యా వ్యవస్థ గాడి తప్పిందని, గురుకుల పాఠశాలలో ఈ 15 నెలల కాలం లోనే దాదాపు గా 90 మంది విద్యార్థులు చనిపోయిన కనీసం పరామర్శించని ఈ ముఖ్యమంత్రి కి ఆ పాపం తగులుతుంది అని అన్నారు. ముందస్తు అరెస్టులో భాగంగా మండల అధ్యక్షులు చుంచు నాగరాజు మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి మహేష్ తదితరులు ఉన్నారు..

# డ్రగ్స్ లేని సమాజాన్ని సృష్టిద్దాం, యువత భవిష్యత్తును నిర్మిద్దాం

## వాల్ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న ఎస్ టి ఓ కట్టా శ్రీనివాస్




**ఆలేరు, మార్చి 18 (ప్రజాజ్యోతి):** యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని డ్రగ్స్ లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎస్ టి ఓ కట్టా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సమాజంలో రోజురోజుకు విస్తరిస్తున్న డ్రగ్స్ నిర్మూలించాలని విజ్ఞప్తి చేస్తూ సామాజిక సేవా సంస్థ జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఆలేరు పట్టణంలోని విఆర్ కళాశాలలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ మరియు సింథటిక్ డ్రగ్స్ వినియోగంతో యువత బలి అవుతున్నారని, మాదకద్రవ్యాల వినియోగంతో పెడదారి పడుతున్న యువతను సన్మార్గంలో నడుచుకునేలా అవగాహన కల్పిస్తున్న జనని స్వచ్ఛంద సేవ సంస్థ అందరికీ దర్శంగానిలవాలనికొనియాడారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ అయ్యప్ప, జనని సేవా సంస్థ అధ్యక్షుడు మైదం భాస్కర్, కన్వీనర్ కుతావత్ కమలాకర్, సభ్యులు ఆలేటి శ్రీకాంత్, జూకంటి సైదులు తదితరులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మకం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**తుంగతుర్తి, మార్చి 18, (ప్రజా జ్యోతి):** బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును శాసనసభ ఏకీభవంగా ఆమోదించడం సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ చారిత్రక రోజని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా వ్యవహరిస్తుందని ఇందుకు నిదర్శనం ఈ బిల్లు ఆమోదం లభించడమే నని పేర్కొన్నారు. బడుగుల కోసం పార్టీలకు అతీతంగా ఒకటవడం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా నిండు అసెంబ్లీలో అన్ని పార్టీల ఆమోదంతో ఎస్సీ వర్గీకరణ బిల్లు కూడా చట్టబద్ధత కల్పించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఎన్నికల వేళ ఇచ్చిన హామీల్లో ఒక్కొక్క హామీ నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. అందులో భాగంగా నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి రాజు యువ వికాస పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ఈ పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది అని ఒక్కో లబ్ధిదారుడికి సుమారు రూ.4 లక్షల వరకు రాయితీ రుణం కేటాయించే అవకాశం ఉందని ఇట్టి అవకాశం నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, ఎన్ఎస్ యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు కొండగడుపుల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలకోట్ల మల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సగ్గం నరసయ్య, గుండగాని సుధాకర్,ముత్యాల వెంకటేశ్వర్లు,మిరియాల నాగయ్య, బొంకూరి నాగయ్య, మంగళపల్లి నాగరాజు,సుమన్, జలంధర్, వీరయ్య, వీరబోయిన రాములు, కటకం సూరయ్య, పోలేపాక అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధ వల్లే ఎండుతున్న వరి పొలాలు



**తుంగతుర్తి మార్చి 18 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధత వల్లే మండలంలోని వివిధ గ్రామాల్లో యాసంగి వరి పొలాలు ఎండిపోతున్నాయని దానికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించి నష్టపరిహారం చెల్లించాలని మాజీ ఎంపీపీ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం తుంగతుర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గత కొన్ని రోజులుగా ఎండిన వరి పొలాలను బీఆర్ఎస్ మండల బృందం పరిశీలించి తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యాసంగి కాలంలో చెరువులు నిండి మత్తడి పోసాయని రైతులు సంతోషంగా రెండు పంటలు పండించారని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధత వల్ల యాసంగికాలంలో రైతులకు ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీరు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని దీంతో రైతులు వేసిన పంటలు సాగునీరు అందక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల తుంగతుర్తి కి వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కానీ భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సభలో రైతులకు ఏమాత్రం భరోసా ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ఎండిన వరి పంటలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా,రైతు రుణమాఫీ, సన్నధాన్యానికి బోనస్ ఇవేమీ ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు గుండగానీ రాములు గౌడ్, కేతిరెడ్డి గోపాల్ రెడ్డి, దొంగరి శ్రీనివాస్,మండల నాయకులు తునికి సాయిలు, గాజుల యాదగిరి, గోపగాని రమేష్,మల్యాలా రాములు గుగులోతు రవి, కడారి దాసు. పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్,గోపగాని వెంకన్న, లతిబ్,విజయ్,ఆకారపు భాస్కర్ బోయిని భాస్కర్,బోయిని కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం




**నడిగూడెం, మార్చి 18, ప్రజా జ్యోతి:** నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి శారద అధ్యక్షత వహించి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మునుముందు ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు మరియు జిల్లా నుంచి పంపిణీ చేసిన పరీక్ష ప్యాడ్ పెన్నులు పెన్సిలు కంపాక్స్ స్కేలు విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట చారి, ప్రమీల మేడం, రజినీ మేడం, కృష్ణవేణి మేడం, నారాయణరావు, నరేంద్ర, కరుణాకర్,పుల్లయ్య, సిఆర్పి నందిగామ రామారావు విద్యార్థిని విద్యార్థులు యశ్వంత్, లహరి, శృతి ,ఉదయ్, నవీన్, అభిషేక్, మనోజ్, అభిలాష్ ,లోకేష్, రాము, గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు....

# ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**మిల్లర్లు కమిషన్ ఏజెంట్లు రైతులతో సమావేశం ఏర్పాటు చేయాలి**

**రైతులు పండించిన పంటకు మద్దతు ధర వచ్చేలా చూడాలి**

**ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన అఖిలపక్షం రైతు సంఘం నాయకులు**



**కోదాడ టౌన్, మార్చి 18 (ప్రజా జ్యోతి):** ప్రస్తుతం ఏసంగి సీజన్లో వరి పంట కోతలకు వస్తున్న సందర్భంగా వరి పండించిన రైతులు నష్టపోకుండా మద్దతు ధర వచ్చేలా చూడాలని అఖిలపక్ష రైతు సంఘం నాయకులు బొల్లు ప్రసాద్ ఆధ్వర్యంలోఆర్డీవో సూర్యనారాయణ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రధానమైనటువంటి పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాల్సిందిగా కోరారు. వరి పంట కోతలు సమీపిస్తున్నందున ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా రైతులు, ధాన్యం కమిషన్ ఏజెంట్లు, రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకొని నష్టపోకుండా చూడాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో హెచ్ఎంటి,చింట్లు వంటి సన్నారకం ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర తో పాటు ప్రభుత్వం 500 రూపాయల బోనసును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డ వెంకటయ్య, వక్కవంతుల నరసింహారావు, ఉదయగిరి, కొల్లు వెంకటేశ్వరరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

**బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా తరలి రావాలి**

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య**



**తుంగతుర్తి, మార్చి 18 (ప్రజాజ్యోతి):** ఈనెల 20న ఉదయం 10 గంటలకు బిఆర్ఎస్ పార్టీ సూర్యపేట జిల్లా కార్యాలయంలో జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశానికి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్న సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ కార్యలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ... జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగ యాదవ్ అధ్యక్షతన జరిగే సమావేశానికి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, మాజీ జెడ్పీ చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు హాజరవుతున్నారని తెలిపారు. జనగాం బైపాస్ రోడ్ నుండి బైక్ ర్యాలీ లో మాజీ ప్రజాప్రతినిధులు మండల గ్రామ ముఖ్య నాయకులు ర్యాలీలో పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండగానీ రాములు,కేతిరెడ్డి గోపాల్ రెడ్డి, దొంగరి శ్రీనివాస్,మండల నాయకులు తునికి సాయిలు, గాజుల యాదగిరి,గోపగాని రమేష్, మల్యాల రాములు, కడారి దాసు, బానోతు పూర్ణ. మాజీ సర్పంచ్ లు లాకావత్ యాకు నాయక్,లాకావత్ మాన్సింగ్,అకారపు భాస్కర్,గోపగాని వెంకన్న, గోపగాని శ్రీనివాస్, లతీబ్, సుధాకర్, యాకన్న,విజయ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 6,వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ నిరసన




**మునగాల మార్చి 18 (ప్రజా జ్యోతి):-** మునగాల:తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగ నియామకాలను నిలుపుదల చేయాలని,6వ రోజు మంగళవారం స్థానిక అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యం నిరసన దీక్షలుచేపట్టారు,ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ %ఉ% మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ,అధ్యక్షతన లంజపల్లి శ్రీనుమాదిగ, ఆరో రోజు దీక్షలను ప్రారంభించారు, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్.పి.జిల్లా ప్రధానకార్యదర్శులు కొత్తపల్లి అంజయ్యమాదిగ,పాతకోట్ల నాగరాజు మాదిగ,లు మాట్లాడుతూ,ఎస్సీ వర్గీకరణచేయడంతోపాటు రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ వర్గీకరణ చేయకుండారిజర్వేషన్లు కేటాయించకుండా ఉద్యోగ నియామక ఫలితాలను విడుదల చేయడంతో మాదిగ నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తర్వాతనే ఉద్యోగనియామకాలను చేపట్టాలని,అప్పటివరకు ఫలితాల విడుదలను నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం దీక్ష విరమణ కార్యక్రమానికి బీసీ యువజన సంఘం కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్,హాజరై ఎస్సీ వర్గీకరణ న్యాయమైనదని,బీసీసంఘం నుండి పూర్తి మద్దతు ప్రకటిస్తూ మద్దతుతెలిపారు,ఈ కార్యక్రమంలో,ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ,మాజన సోషలిస్టుపార్టీమండలఅధ్యక్షులు లంజపల్లి శ్రీనుమాదిగ, ఎమ్మార్పీఎస్ మండలనాయకులు జిల్లేపల్లి ఎల్లేశ్వరావు, మాస్టిన్ సంఘంమండలఅధ్యక్షులు దర్శనం గోపి,ఉపాధ్యక్షులు దర్శనంవెంకన్న,నాగెల్లి శ్రీను,దర్శనం రాంబాబు,పొన్నాల ప్రవీణ్, దర్శనం చిన్న గోపి,నాగెల్లి సాయికుమార్, ఎస్టి నాయకులు బాలునాయక్, ఎం.ఎస్.ఎఫ్.విద్యార్థిసంఘం నాయకులు కంభంపాటి సంతోష్ కుమార్,తదితరులుపాల్గొన్నారు.

# నెరవేరిన పేద తండ్రి పెద్ద కలమెరిసిన పెదింటి ఆణిముత్యాలు

**ఒకే కుటుంబంలో అన్నదమ్ములు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు**

**పేదరికం వారికి తలవంచింది... ఉన్నత ఉద్యోగాలు సాధించారు**



**మల్లేపల్లి, మార్చి 18,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని కొలుముంతల్ పహాడ్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి యాదయ్య- యాదమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. వారిలో బొడ్డుపల్లి శివ కుమార్, బొడ్డుపల్లి చంద్రశేఖర్ కుమార్తె కళ్యాణి ఉన్నారు. కుమార్తె కళ్యాణికి రెండు సంవత్సరాల క్రితం వివాహం చేశారు. శివకుమార్ ఒకటి నుండి 10వ తరగతి వరకు కొండమల్లేపల్లి పట్టణంలోని నాగార్జున గ్రామర్ స్కూల్లో చదివారు, ఇంటర్ నల్గొండ లోని నల్గొండ కళాశాలలో, డిగ్రీ నిజం కళాశాలలో పూర్తి చేశారు, పీజీ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన హాస్టల్ వెల్ఫేర్ లో ఉద్యోగం సాధించారు. చిన్న కుమారుడు చంద్రశేఖర్ కు నెల రోజుల క్రితం ఏఈ ఉద్యోగం వచ్చింది. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో చేరారు. ఇటీవల విడుదలైన హాస్టల్ వెల్ఫేర్ ఫలితాలలో హాస్టల్ వెల్ఫేర్ గ్రేట్ టు ఆఫీసర్గా శివకుమార్ నియామకమయ్యారు. కుమ్మరి యాదయ్య -యాదమ్మ కుటుంబం నిరుపేద కుటుంబం .రెండెకరాల పొలంలో వ్యవసాయం చేసుకుంటూ పిల్లలను చదివించేవాడు. సంపాదన సరిపోక వ్యవసాయాన్ని పార్ట్ టైం గా చేస్తూ కొండమల్లేపల్లి పట్టణంలోని జ్ఞానోదయ ప్రింటింగ్ ప్రెస్ లో పనిచేసేవారు .పిల్లలను ప్రయోజకులు చేయాలనే తపన యాదయ్యలో అణువు అణువు ఉండేది, వారికోసం అహర్నిశలు కష్టపడి సంపాదించిన దానితో వారిని ఉన్నతమైన చదువులు చదివించారు. దురదృష్టవశాత్తు యాదయ్యకు డ్యూటీ కి వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి కొన్ని నెలలు మంచానికే పరిమితమయ్యారు. ఇలాంటి పరిస్థితులలో కూడా పిల్లలిద్దరు మొక్కవోని ధైర్యంతో తల్లిదండ్రుల కష్టాన్ని నెమరు వేసుకుంటూ ఇద్దరు కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగులు సంపాదించారు. ఆకలేస్తే అందరూ అన్నం కోసం ఎదురుచూస్తారు కానీ ఈ అన్నదమ్ములు ఇద్దరు ఆకలేస్తే అక్షరాలను తింటూ ఉద్యోగమే లక్ష్యంగా మొక్కవోని ధైర్యంతో ముందుకెళ్లి అనుకున్నది సాధించారు. తల్లిదండ్రుల కష్టం కళ్లారా చూసిన వారు కూడా చిన్ననాటి నుండే తల్లిదండ్రుల కష్టంలో పాలుపంచుకొని ముందుకెళ్లారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో చదివేటప్పుడు అన్నదమ్ములు ఇద్దరు బీసీ హాస్టల్ లో ఉంటూ చదువుకున్నారు. ఎన్నడూ కూడా ఆడంబరాలకు పోకుండా తల్లిదండ్రుల మీద గౌరవంతో ఉన్నతంగా చదివి ఉన్నత ఉద్యోగాలు సంపాదించి సమాజంలో గౌరవాన్ని సంపాదించుకున్నారు. మా ఎదుగుదలలో ప్రతి మెట్టు మా తల్లిదండ్రుల కష్టం ఉందని ఈ సందర్భంగా వారు ఆనందంతో తెలిపారు . తమ పిల్లలు ఉన్నతంగా ఎదిగినప్పుడే తల్లిదండ్రుల హృదయం ఆనందంతో నిండుతుందని కుమ్మరి యాదయ్య- యాదమ్మ దంపతులు పడ్డ కష్టానికి ప్రతిఫలం దక్కిందని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారిని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అభినందించారు.

# ఎన్సిసితో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**విద్యార్థుల ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలు నిర్వహిస్తున్న ఎన్సిసి అధికారులు**

**విద్యార్థులతో ప్రమాణం చేపిస్తున్న ఎన్సిసి అధికారులు**




**ఆలేరు మార్చి 18 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవర్చుకొని దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని, వారికి ఎన్సిసి ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, ఎన్సిసి అధికారి దూదల వెంకటేష్ లు అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో 2025-26 సంవత్సరానికి గాను పదో ఎన్సిసి వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్మీ వింగ్ సంబంధించి శారీరక, దారుఢ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణ, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించే విధంగా ఉత్తమ లక్షణాలు గల యువతను తయారు చేసేందుకు ఎన్సిసి ఉపయోగపడుతుందని అన్నారు. ఇటువంటి అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకుంటే వారి భవిష్యత్తు బంగారు మయంగా ఉంటుందని అన్నారు. నేడు జరుగుతున్న ఎంపిక లో భాగంగా విద్యార్థులకు రెండు సంవత్సరాలు శిక్షణ ఉంటుందని, సైనిక విభాగానికి సంబంధించిన డ్రిల్, పెరేడ్, వెపన్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, హెల్త్ అండ్ అవేర్నెస్, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత, ఫీల్డ్ క్రాఫ్ట్, బాటిల్ క్రాఫ్ట్, శారీరక శిక్షణ తదిత రంశాలలో శిక్షణ ఉంటుందన్నారు. ఎన్సిసి ద్వారా విద్యార్థులకు రిజర్వేషన్లు లభిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా 74 మంది విద్యార్థులకు శారీరక సామర్థ్యాన్ని పరీక్షించి 50 మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో 10వ తెలంగాణ ఎన్సిసి బెటాలియన్ వరంగల్ అధికారులు అజిత్ కదం, బాబా సాహెబ్ గీతే, ఉపాధ్యాయ బృందం, టాబెట్లు అఖిల, వైష్ణవి, మనోజ్, భరత్, వినయ్, శ్రీరామ్, అభిలాష్ తదితరులు ఉన్నారు.

# ఈనెల 21న బొడ్రాయి ఏడవ వార్షికోత్సవం

**బొడ్రాయి వార్షికోత్సవ ప్రచార రథం ప్రారంభం**

**కోదాడ టౌన్, మార్చి 18 (ప్రజా జ్యోతి):** వేద పండితుల తిథి నక్షత్రం ప్రకారం ఈనెల 21న జరిగే కోదాడ నాభిశిల శీతల మాత (బొడ్రాయి) ఏడ వార్షికోత్సవం సందర్భంగా జరిగే కార్యక్రమాల్లో పట్టణ ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పలువురు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. పున ప్రతిష్ట కమిటీ ఆధ్వర్యంలో ఏడవ వార్షికోత్సవ ప్రచార రథాన్ని బొడ్రాయి వద్ద వారు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. బొడ్రాయి పున ప్రతిష్ట జరిగిన నాటి నుండి కోదాడ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలన్నారు. పట్టణ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాల తో తరలివచ్చి జలాభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి బొడ్రాయి వార్షికోత్సవం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు కమిటీ, ముత్యాలమ్మ కమిటీ, పున ప్రతిష్ట కమిటీసభ్యులు పాల్గొన్నారు.



# కొన్న భూమి పట్ట పాస్ బుక్కు కై కష్టాలు

**14 సంవత్సరాల క్రితమే రిజిస్ట్రేషన్‌జిల్లా కోర్టు హైకోర్టు నుండి అనుకూల తీర్పు**

**పట్టా పాస్ బుక్ రాకుండా అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు యువజన నాయకులు**

**వారి అరాచకాలు ఆపై నాధుడే లేడా అంటూ రైతు ఆవేదన**

**జిల్లా ఉన్నత అధికారులు స్పందించి న్యాయం చేయాలంటూ రైతు మొర**



**నాగారం మార్చి 18 ప్రజా జ్యోతి.** కష్ట పడి పని చేసుకొని సంప్రదించిన డబ్బుతో కొన్న భూమికి పట్ట పాస్ బుక్కు పొందడానికి కన్న కష్టాలు పడవలసి వస్తుందని నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన బట్టు భిక్షం విలేకరుల తో వాపోయాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధమానుకోట గ్రామ శివారులోని సర్వే నెంబరు 117 లో రైతు బట్టు బిక్షం ఆరేకరాల 25 గంటల భూమిని దాదాపు 14 సంవత్సరాల క్రితమే కొనుగోలు చేశానని తెలిపారు. భూమిని కొన్న వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పటికీ పట్టా పాస్ బుక్కు పొందడానికి 14 సంవత్సరాల నుంచి ఎదురుచూపులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులం మరియు యువజన నాయకులం అంటూ చెప్పుకుంటూ తిరిగే మండల నాయకులు నేను కొనుగోలు చేసిన భూమికి దొంగ పత్రాలు సృష్టించి అధికారులను ప్రలోభ పెడుతూ పట్టా పాస్ బుక్ రాకుండా అడ్డుకొని అరాచకాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయపోరాటానికి కోర్టును ఆశ్రయించగా జిల్లా కోర్టు హైకోర్టుల నుండి తనకే అనుకూల తీర్పు వచ్చిందని ఆయన తెలిపారు. అయినప్పటికిని సదరు నాయకులు భూమి అమ్మిన వారి వద్ద డబ్బులు తీసుకొని నన్ను కావాలనే ఇబ్బందులకు గురి చేస్తు పట్టా పాస్ బుక్ రాకుండా అడ్డుకుంటున్నారు అని అన్నారు. ఎందుకు పట్టా పాస్ బుక్ రాకుండా అడ్డుకుంటున్నారని నిలదీయగా నీ అంత చూస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులము మరియు యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులము అంటూ చెప్పుకుంటూ రైస్ మిల్లులు పత్తి మిల్లలు ఇసుక వ్యాపారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు క్రషర్ మిల్లు సీసీ రోడ్డు కాంట్రాక్టర్ల వద్ద లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇటీవల మూసి వాగు పై చెక్ డ్యామ్ ల నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ వద్ద లక్షలు రూపాయలు డిమాండ్ చేసి హైదరాబాదులోని ఒక హెూటల్లో తీసుకున్నారని ఆయన ఆరోపించారు. వారి అరాచకాలను అడ్డుకునే నాధుడే లేడా అంటూ రైతు ధ్వజమెత్తారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారుల స్పందించి విచారణ చేపట్టి నిజా నిజాలు నిగ్గు తేల్చి పట్టా పాస్ బుక్ ఇప్పించి నాకు న్యాయం చేయాలని మొరపెట్టుకున్నాడు. తప్పుడు ఆధారాలు సృష్టించి నన్ను ఇబ్బందికి గురి చేసిన నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని రైతు డిమాండ్ చేశారు.

# ఎన్నికల సమయంలో ప్రభుత్వం విచ్చేసిన హామీలు అమలు చేయాలి.

**మునగాల మార్చి 18 (ప్రజా జ్యోతి):-** మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు, వృద్ధాప్య, వికలాంగుల ,వితంతు పింఛన్లు మరియు ఉపాధి హామీ పనులు మరియు పల్లె ప్రకృతి వనం ఏర్పాటు, రైతు భరోసా మరియు రుణమాఫీ, మరియు దళితవాడలో ఎన్ఎస్పి కాల్వ ద్వారా నీళ్లు చేరి దోమలమయంతో ఉండడం, చెరువు కట్ట దగ్గర ట్రాన్స్ఫారం ఆన్ ఆపు వేయించుట, స్మశాన వాటికలో బోరు వేయించుట, మురికి కాలువ పూడికలు మరియు బ్లీచింగ్ చల్లుట ఇతర ఇతర సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వీరారెడ్డి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి, మండల కమిటీ సభ్యులు



నందిగామ సైదులు, రేఖ లింగయ్య, మాజీ సర్పంచ్ ఉపసర్పంచ్ రావులపెంట వెంకన్న,బ్రహ్మం, సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంబయ్య, డివైఎఫ్ఐ గ్రామ నాయకులు మామిడి గురుమూర్తి, ఇంటూరి హుస్సేన్, నందిగామ చినరాములు రావులపెంట శేషగిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు..

# టిబి ముక్తుభారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిత్యవసర సరుకుల పంపిణీ

**మునగాల మార్చి 18 (ప్రజా జ్యోతి):-**
మునగాల మండల పరిధిలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి ముక్తుభారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పిఓడిటి ఆఫీసర్ డాక్టర్ శ్రీశైలం యాదవ్, రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వినయ్ ఆధ్వర్యంలో 11 రకాల క్షయ వ్యాధితో బాధపడుతున్న వారికి ఆరు నెలలకు సరిపోను నిత్యవసర సరుకులను అందజేశారు. బ్రూస్ ఎన్జీవో ఫౌండేషన్ వారు స్వచ్ఛందంగా ఇచ్చిన వేరుశనగలు, పప్పు బియ్యం, ఆయిల్ ప్యాకెట్స్, కలిగిన ఫుడ్ కిట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి భాస్కర్ రాజు, స్టాఫ్ నర్స్ సునీత, ల్యాబ్ టెక్నీషియన్ ఫణీంద్ర, ఏఎన్ఎం బి. పద్మ, హెల్త్ అసిస్టెంట్ లింగయ్య, ఫార్మసిస్ట్ శాంతయ్య పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ యువజన నాయకుల అరెస్టు



**ఆలేరు, మార్చి 18 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ బి.ఆర్.ఎస్.పి యువజన విభాగం తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి తరలిస్తున్న తమను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని పార్టీ యువజన విభాగం విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఐలి కృష్ణ గౌడ్, మామిడాల భానుచందర్ అన్నారు. మంగళవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా వెళుతున్న తమను ఆలేరు పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనను ప్రజలు చూస్తున్నారని, పంటలు ఎండిపోయి రైతులు అన్నము రామచంద్ర అంటూ అల్లాడిలాడుతున్నారని, రైతాంగాన్ని పట్టించుకోని ప్రభుత్వం, రైతులను పరామర్శించకపోవడం శోచనీయమని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు గొప్పలు చెప్పుకుంటున్నారని నిజంగా వారికి దమ్ము ధైర్యం ఉంటే నియోజకవర్గం లో ఎండిపోయిన పంటలను సందర్శించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరే పాండు, సొంటెం ప్రవీణ్, ఆలేటి నాగార్జున, గేదపాక మధు, పయ్యావుల శేఖర్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వాలు బాధ్యతతో పాలన సాగించాలి



**ఆలేరు మార్చి 18 (ప్రజాజ్యోతి):** మంచి పాలన అందించాలని ప్రజలు అధికారం కట్టబెట్టిన ప్రభుత్వ పాలకులు బాధ్యతతో పాలన సాగించాలని ఆర్టిఏ మాజీ సభ్యుడు పంతం కృష్ణ మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అదేకారములోకి వచ్చిన పార్టీల ప్రభుత్వాలు వాటి సాధ్యాసాధ్యులపై సమీక్షలు చేయాలని, ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసేందుకు కృషి చేయాలని అన్నారు. వాగ్దానాలను అమలు చేయని పాలకులపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లే ప్రమాదం ఉందని అన్నారు. ప్రజలు అధికారం ఇస్తే దానిని సద్వినియోగం చేయడం ద్వారా మంచి ఫలితాలను ప్రజలకు అందించవలసిన పాలకులు మాట తప్పడం భావ్యం కాదని అన్నారు. ప్రభుత్వం ఏదైనా అంతిమంగా ప్రజల అభివృద్ధి ఏకైక లక్ష్యం కావాలని, ప్రజల సమస్యలను, అవసరాలను తెలుసుకొని అడుగులు వేయవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, మాట తప్పిన పాలకులకు ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.

# డంపింగ్ యార్డు ఎత్తివేయాలని ఎమ్మెల్యే కు వినతి

**చిట్యాల మార్చి 18 (ప్రజా జ్యోతి)**



చిట్యాల మున్సిపాలిటి పరిధిలోని ఒకటవ వార్డు లోని శివనేనిగూడెం శివారులో మున్సిపాలిటీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును వెంటనే ఎత్తివేయాలని కోరుతూ ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు హైద్రాబాద్ లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను మంగళవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. డంపింగ్ యార్డులో చెత్తను ప్రతిరోజు తగలబెడుతుండటంతో వస్తున్న పోగతో ఎర్పడుతున్న కాలుష్యంతో చిన్నారులు. వృద్ధురాలు శ్యాసకోశ సమస్యలతో బాదపడు తున్న విషయాన్ని ఆ గ్రామస్తులు ఎమ్మెల్యేకు వివరించారు. డంపింగ్ యార్డు ఎత్తివేతకు తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేబోయిన మల్లేష్ యాదవ్. చొప్పరి లింగస్వామి. బొబ్బలి సైదులురెడ్డి. నాగిళ్ళ రాజు, రుద్రవరం రవీందర్, రేముడాల సైదులు, మైల మల్లేష్, మధు, నవీన్, నర్సింహ్మా పాల్గొన్నారు.

# 2025 రబీ ధాన్యం సేకరణకు యంత్రాంగం సన్నద్ధం కావాలి

## ధాన్యం సేకరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని స్థాయిల అధికారులు, సిబ్బంది పని చేయాలి



జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ మార్చి 18(ప్రజాజ్యోతి ప్రతినిధి):** 2024 -25 రబీ ధాన్యం మార్కెట్ కు రానున్న నేపథ్యంలో రబీ ధాన్యం సేకరణకు పౌరసరఫరాలు, వ్యవసాయ అనుబంధ శాఖలు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. రబీ ధాన్యం సేకరణ, మద్దతు ధర పై దాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు ఉద్దేశించి శనివారం ఉదయాదిత్య భవన్ లో ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ రబీలో వరి పంటకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రేడ్ ఏ రకానికి 2320/- రూపాయలు, సాధారణ రకానికి 2,300/- రూపాయల మద్దతు ధరను ప్రకటించాయని, అంతేకాకుండా సన్నధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాల్ కు 500 /-రూపాయలు బోనస్ ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం రబీలో జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 5 వేల హెక్టార్లు సాగయ్యిందని, 12 లక్షల 14449 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం జిల్లాలో ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. మార్కెట్ కు 11 లక్షల 26021 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా వేయడం జరిగిందని, ఇందులో మిల్లర్లు 5,68,152 మెట్రిక్ టన్నులు ,సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ద్వారా 5,57,869 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఖరీఫ్ లో 2 లక్షల 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ఇందులో 2,10,000 మెట్రిక్ టన్నులు దొడ్డు ధాన్యం, 74,3 టన్నులు సన్న ధాన్యాన్ని కొన్నట్లు తెలిపారు.కాగా గత రబీలో జిల్లాలో 3 లక్షల 7018 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ రబీ లో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకుగాను జిల్లావ్యాప్తంగా 375 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, ఇందులో 304 కేంద్రాలు దొడ్డు ధాన్యం కొనుగోలుకు, 71 కేంద్రాలు సన్నధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేస్తామని, మార్కెట్ కు వచ్చే ధాన్యం ఆధారంగా కొనుగోలు కేంద్రాలను పెంచడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రబీ ధాన్యం కొనుగోలుకు కోటి 39 లక్షల 46,725 గన్ని బ్యాగులు అవసరం అవుతాయని కలెక్టర్ తెలిపారు. గత ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో గుర్తించిన లోపాలన్నింటిని రబీ ధాన్యం సేకరణ సందర్భంగా సరిచేసుకోవాలని ఆమె చెప్పారు. వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాలు, డిఆర్డిఏ, తూనికలు కొలతలు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఎవరి పని వారు నిర్వర్తించాలని, ఎక్కడ తప్పులకు అవకాశం ఇవ్వకూడదని, ధాన్యం కొనుగోలులో ఏవైనా తప్పులు చేసిన, లేదా అందుబాటులో లేకున్నా ఇబ్బందులు సృష్టించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారులతో పాటు, సంబంధిత శాఖల సిబ్బంది ఎల్లప్పుడూ దాన్యం కొనుగోలు కేంద్రాలలో సిద్ధంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఏదైనా ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవకతవకలు జరిగినట్లు లేదా నిర్లక్ష్యం వహించినట్లు తెలిస్తే ఆ సెంటర్ ను తీసివేయడం జరుగుతుందని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు తో పాటు, అన్ని శాఖల అధికారులు ధాన్యం కొనుగోలు కు సంబంధించిన వివరాలన్నింటిని ఒకేలా ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. ధాన్యం కొనుగోలు కై అన్ని కేంద్రాల వద్ద కాలిపర్స్ తో పాటు, ధాన్యం శుభ్రపరిచే యంత్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి పత్రికలలో వచ్చే వార్తలకు సంబంధిత కొనుగోలు కేంద్రం ఇంచార్జిలే వివరణ ఇవ్వాల్సి ఉంటుందని, ధాన్యం కొనుగోలుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఓ ఆర్ ఎస్ పాకెట్లతో పాటు, మందులు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని తూర్పార బట్టే యంత్రాలు, అలాగే గన్ని బ్యాగులు, క్యాలిపర్లు, తూకం కొలిచే యంత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాకు ధాన్యం రాకుండా చెక్ పోస్ట్ ల ఏర్పాటు తోపాటు, ఇంటర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు.

ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే రైతులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సంప్రదించేందుకుగాను గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సెల్ లో ఏర్పాటుచేసిన 9963407064 నంబర్ కు వారి సమస్యలను తెలియజేయవచ్చని ఆమె వెల్లడించారు. రబీ ధాన్యం కొనుగోలు సందర్భంగా ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వద్దని, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన తూ.చా తప్పకుండా పాటించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, డిసిఓ పత్య నాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, ఆర్టీవో, లీగల్ మెట్రాలజీ అధికారులు తదితరులు వారి శాఖల ద్వారా నిర్వర్తించే విధులపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రబీ ధాన్యం మద్దతు ధర, ధాన్యం సేకరణ పై రూపొందించిన గోడ పత్రికను, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశానికి జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

# నిడమనూరు లయన్స్ క్లబ్ సేవలు మరువ లేనివి

**నిడమనూరు , మార్చి 18(ప్రజా జ్యోతి):**
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చేయుతనందించడం నిడమనూరు లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివని త్రిపురారం ఎంఈఓ రమావత్ రవి అన్నారు. మంగళవారం త్రిపురారం మండలంలోని నీలాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాందీ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నిడమనూరు లయన్స్ క్లబ్ వారి ఆర్థిక సహకారంతో పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ ప్రతినిధులు మాట్లాడుతూ.. విద్యార్థులు భయం లేకుండా పరీక్షలు రాసి పాఠశాలలకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్ఠలు తీసుకరావాలని కోరారు. ఈకార్యక్రమంలో లయన్స్ ప్రతినిదులు కోపోజు శ్రీనివాస చారి, పాంపాటి శ్రీనివాస్, పోలె డేవిడ్, చిత్రం అశోక్, మేక సత్తి బాబు తదితరులు పాల్గొన్నారు.




# ముందస్తు అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం





**నాంపల్లి, మార్చి,18(ప్రజా జ్యోతి):** ముందస్తుగా అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని నాంపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు బెల్ది సత్యం పేర్కొన్నారు. మంగళవారం నాంపల్లి పోలీసులు బీఆర్ఎస్ మండల నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి నీ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల నుండి స్పీకర్ సస్పెండ్ చేయడాన్ని నిరసన, రాస్తారోకో నిర్వహిస్తామని అరెస్టు చేశారని తెలిపారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ నాయకులు నేరళ్ల సైదులు, నాంపల్లి బిక్షం, గంజి సంజీవ, రాము తదితరులు ఉన్నారు.

# పరీక్ష ఏదైనా... ర్యాంక్ నాదే అంటున్న శ్వేతా గౌడ్

### వరుస గ్రూప్స్ ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులతో సత్తా చాటిన యువతి

### ఐఏఎస్,ఐపీఎస్ కావాలన్నదే లక్ష్యం - శ్వేత గౌడ్



**మిర్యాలగూడ, మార్చి 18,( ప్రజాజ్యోతి):**
పుట్టింది మారుమూల తండా... తల్లిదండ్రులు పెద్దగా చదువుకున్న వారు కాదు ... వ్యవసాయం జీవనోపాధిగా ఉన్న కుటుంబంలోని శ్వేతాగౌడ్ ఇటీవల వరుసగా విడుదలైన గ్రూప్స్ ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి సత్తా చాటింది.త్రిపురారం మండలం మాటూరు తండా గ్రామానికి చెందిన పోలగాని నరసింహగౌడ్, వెంకాయమ్మ దంపతుల కుమార్తె అయిన శ్వేత ఒకే సంవత్సరం ఇటీవల విడుదలైన గ్రూప్స్ ఫలితాలలో గ్రూప్ -1 లో467మార్కులు, గ్రూప్-2లో రాష్ట్రస్థాయి 412 ర్యాంక్, గ్రూప్- 3లో 271వ ర్యాంక్ సాధించింది. మూడు నెలల కిందట గ్రూప్ -4కిఎంపికయ్యి అడవిదేవులపల్లి తహసిల్దార్ కార్యాల యంలో జూనియర్ అసిస్టెంట్గా ఉద్యోగంలో చేరింది. అయినా పట్టు విడవక వరుసగా గ్రూప్స్ పరీక్షలు రాసి రాష్ట్రస్థాయి ర్యాంకులతో తన సత్తా చాటింది.

**ఐఏఎస్, ఐపీఎస్ సాధించడమే లక్ష్యం శ్వేత :**
సివిల్స్ కూడా సాధించి ఐఏఎస్, ఐపీఎస్ గా స్థిరపడాలనేదే తన జీవిత లక్ష్యమన్నారు శ్వేత గౌడ్. పల్లెల్లో ఆడపిల్లలను పై చదువులకు పంపించడానికి ఆసక్తి చూపుని పరిస్థితులు ఉంటాయని, తన ప్రతిభ మీద నమ్మకం ఉంచి, వెన్నుతట్టి ప్రోత్సహించి, తన విజయానికి కారణమైన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు శ్వేత. వరుస విజయాలు సాధించిన శ్వేతా గౌడ్ ను బంధువులు గ్రామస్తులు అభినందించారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటా

**హక్కుల సాధనకు ఉద్యమ కార్యాచరణలో ముందుంటా శాసనమండలి లో నీ గొంతు కను వినిపిస్తా**

**కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం**


**కోదాడ క్రీడా పోటీల స్మృతులు ఆయుష్షును పెంచుతాయి**

**ముగిసిన రాష్ట్రస్థాయి విశ్రాంత ఉద్యోగుల క్రీడా పోటీలు**

**ఉపాధ్యాయు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి**

**అంగరంగ వైభవంగా విశ్రాంత ఉద్యోగుల క్రీడా పోటీల బహుమతుల ప్రధానోత్సవం**

**కోదాడ టౌన్ ,మార్చి 18 (ప్రజా జ్యోతి):**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంఘాల కు ప్రభుత్వానికి వారధిగా ఉంటానని వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో గత మూడు రోజులుగా హెూరా హెూరీగా నడుస్తున్న విశ్రాంత ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రీడా సాహిత్య సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుండి వయస్సుతో సంబంధం లేకుండా క్రీడలకు హాజరైన విశ్రాంత ఉద్యోగులు అభినందనీయులన్నారు. క్రీడలు గెలుపు ఓటముల కోసం కాకపోయినా కోదాడలో విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర స్థాయి క్రీడల స్మృతులు ఆయుష్షుని పెంచుతాయి అన్నారు. ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగిన క్రీడలు సాంస్కృతిక పోటీలు చారిత్రాత్మకంగా నిలుస్తాయన్నారు. పెండింగ్ సమస్యలపై స్పందిస్తూ డిఏలు పిఆర్సి సర్వీస్ రూల్స్ ప్రధానంగా హెల్త్ కార్డులు సాధించే బాధ్యత తనదేనన్నారు. హక్కుల సాధన కోసం అవసరమైతే జరిగే ఉద్యమ కార్యాచరణకు ముందుంటానన్నారు. పాలకవర్గాలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్ని చేస్తామంటాయని అధికారంలోకి రాగానే పరిస్థితులను బట్టి వ్యవహరిస్తుంటాయన్నారు. ఏది ఏమైనా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల గొంతుకను శాసనమండలిలో వినిపిస్తానన్నారు గతంలో పిఆర్టియు అధ్యక్షునిగా ఉండి పెన్షనర్ల క్వాంటం పింఛన్ పై ముఖ్యమంత్రితో మాట్లాడి పింఛన్దారులకు లబ్ధి చేకూర్చామన్నారు ఎంప్లాయిస్ జేఏసీ పక్షాన హక్కుల కోసం కృషి చేశాను అన్నారు. ప్రస్తుతం తాను ఒక రిటైర్డ్ ఉద్యోగి నే నని విశ్రాంత ఉద్యోగుల కు అండగా ఉంటానన్నారు. ప్రధమంగా రాష్ట్రస్థాయిలో విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య క్రీడలు నిర్వహించి కోదాడకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చారని కొనియాడారు. ఆరు పదులు దాటిన వయసులో రిటైర్డ్ ఉద్యోగుల శక్తియుక్తులను



ప్రశంసించారు. రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల నాలుగు డిమాండ్లు హెల్త్ కార్డులు పిఆర్సి డిఏలు పెండింగ్ బిల్లులు మంజూరు చేయించే బాధ్యతను ఎమ్మెల్సీ తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం 15% క్వాంటం తీసుకుంటున్నామంటే పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడిగా శ్రీపాల్ రెడ్డి దే కృషి అన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘాన్ని కోదాడ డివిజన్లో ముందుండి నడిపిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్యను అభినందించారు. ఇకనుండి ఏ జిల్లాలో విశ్రాంత ఉద్యోగుల సంఘం వారు క్రీడలు నిర్వహించిన రాష్ట్ర సంఘం నుండి లక్ష రూపాయలు అందిస్తామని ప్రకటించారు. సమావేశంలో ప్రత్యేక ఆహ్వానితులుగా టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు లు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సామాజిక సేవలను ప్రశంసించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ రాష్ట్ర మహిళా ఉద్యోగుల చైర్మన్ ఉమా విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుదర్శన్ రెడ్డి, బొల్లు రాంబాబు, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జితేందర్ రెడ్డి, తీగల నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ టీ వీరబాబు భ్రమరాంబ, రఘు తదితరులు ఉన్నారు.

# చింతకింది నాదం కుటుంబానికి కాసుల నరేష్ చేయూత

**నాదం కుటుంబ సభ్యులకు బియ్యం అందజేస్తున్న నరేష్**

**ఆలేరు మార్చి 18 (ప్రజాజ్యోతి):**
ఆలేరు పట్టణం ఏడవ వార్డు సిల్క్ నగర్ కాలనీకి చెందిన చింతకింది నాదం కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కాసుల నరేష్ పరామర్శించారు. మంగళవారం సిల్క్ నగర్ కాలనీలోని చింతకింది నాదం కుటుంబ సభ్యులకు తన వంతు సహాయంగా బియ్యం అందజేశారు. పాలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సేవాస్ఫూర్తిగా పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్ ఆశీర్వాదంతో నిరుపేద చేనేత కార్మికుడికి తన వంతుగా సాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అతనితో పాటు



నాయకులు మెరుగు శ్రీధర్, చింతకింది రేణుక, వేణుగోపాల్, గిరి ప్రసాద్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికల్లో “ ప్రజాసమస్యలపై పోరాడే అభ్యర్థులను గెలిపించాలి”

**ప్రజా చైతన్య కళా యాత్ర**

**భూదాన్ పోచంపల్లి, మార్చి 18 (ప్రజాజ్యోతి)**
స్థానిక ఎన్నికల్లో ఓటరు చైతన్యవంతం కావాలని ఓటరు చైతన్యంపై జిల్లా వ్యాప్తంగా ప్రజా చైతన్య కళా యాత్ర నిర్వహిస్తున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం రోజున పోచంపల్లి మండల పరిధిలోని రామలింగంపల్లి గ్రామంలో ప్రజా చైతన్య కళాయాత్రను ఉద్దేశించి మాట్లాడుతూ స్థానిక ఎన్నికలో ప్రజాసమస్యలపై పోరాడే అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ముత్యాలు అధ్యక్షులు గంటెపాక శివకుమార్ గంటెపాక శ్రీకృష్ణ తుర్కపల్లి నరేష్ మధు భిక్షపతి చాముండేశ్వరి నరసమ్మ చింటూ సంపత్ ఉదయ్ నరేష్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా

**వేసవి కాలం లో ఎండలు తీవ్రంగా ఉన్నందున**

**నీటీ ఎద్దడి నివారించే చర్యలు తీసుకోవాలని**

**ఎండిపోయిన పంట పొలాలకు ఎకరానికి 30000 నష్టపరిహారం చెల్లించాలి**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగర్జున రెడ్డి**



**మునగాల మార్చి 18 (ప్రజా జ్యోతి)::-** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున ప్రభుత్వం డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు జరుగు ధర్నా బుర్రి శ్రీరాములు అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ పాలకులు మారిన పాలించే పద్ధతి మారలేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో అధికారలో కీ వచ్చి 14 నెలలు అవుతున్న 6 గ్యారెంటీలు నెటికి అమలుకు నోచుకోలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల కోసం ప్రజలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు మహిళల ఉచిత బస్సు సౌకర్యం తప్ప ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు,రేషన్ కార్డులు, వృద్ధాప్య, వితంతువు పెన్షన్, ఉపాధిహామీ పనితో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 12 వేల రూపాయలు చెల్లించాలి రైతు రుణమాఫీ రైతు బంధువు రైతు భరోసా, తో పాటు సన్నధాన్యానికి బోనస్ ప్రకటించాలని, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు.

అనంతరం మునగాల తాసిల్దార్ ఆంజనేయులు కు పలు డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం షేక్ సైదా , జె విజయలక్ష్మి, చందా చంద్రయ్య, డి వెంకట్ రెడ్డి, బి ఉపేందర్, ఎన్ సైదులు, టీ సతీష్, ఆర్ లింగయ్య, ఎస్ పిచ్చయ్య, ఎస్ నరసయ్య, జి వినోద్, ఆరే శేఖర్ రెడ్డి, బి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23, 24న ఆలేరులో

# జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య**

**ఆలేరు మార్చి 18 (ప్రజాజ్యోతి):** నెల 23, 24 తేదీలలో ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ మైదానంలో వాలీబాల్, కబాడీ, సెటిల్ బ్యాట్మెంటన్, షార్ట్ పుట్, చెస్, క్యారం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలైన క్రీడాకారులకు షీల్డ్, వ్యక్తిగత బహుమతులు అందజేయడం ఉన్నట్లు తెలిపారు. ఉత్సాహం గల క్రీడాకారులు



ఈనెల 22 తేదీలోపు దరఖాస్తులు అందజేయాలని, మరిన్ని వివరాలకు 9848387964 సంప్రదించాలని తెలిపారు.

# సీఐ శివశంకర్ కు ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ ఘన సన్మానం



**కోదాడ టౌన్, మార్చి 18( ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలో వేంచేసియున్న శ్రీరంగాపురం ఆంజనేయస్వామి దేవాలయ పాలకవర్గం కోదాడ పట్టణ నూతన సిఐ ని ఘనంగా సన్మానించారు. మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పట్టణ సీఐ శివశంకర్ ను ఆలయ పాలకవర్గ సభ్యులు పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ గౌరవ అధ్యక్షులు ఎర్నేని వెంకటరత్నం బాబు, ఆలయ కమిటీ చైర్మన్ కుర్రి గోపులు మాట్లాడుతూ.. పట్టణంలో శాంతియుత వాతావరణంలో ప్రజల జీవన ప్రమాణాలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని, ఆంజనేయ స్వామి ఆశీస్సులతో అభివృద్ధి పథంలో సాగాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ శివశంకర్ మాట్లాడుతూ భగవంతుని కృపతో ఈ ప్రాంతం సస్యశ్యామలంగా పాడి పంటలతో తులతూగాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. పట్టణంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, ప్రమాద రహిత పట్టణంగా కోదాడని తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు. పట్టణంలో గుర్తు తెలియని వ్యక్తుల సంచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వంగవీటి శ్రీనివాస్, వెంకటరెడ్డి, గోవిందరెడ్డి, పెదనాటి నరసింహారావు, రావెళ్ల కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్, వేమూరు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడికి వెళ్లిన మాజీ సర్పంచుల అరెస్టు

**గోషామహల్ పోలీస్ స్టేషన్ తరలించిన పోలీసులు**

**గ్రామానికి సేవలు చేస్తే సర్పంచులకు ఆర్థిక శిక్షలు వేస్తారా**

**సర్పంచుల సంఘం రాష్ట్ర జాక్ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్**



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 18, (ప్రజాజ్యోతి) :** సర్పంచులు గ్రామ అభివృద్ధికి ఖర్చుపెట్టిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని అసెంబ్లీ వద్దకు వెళ్లిన మాజీ సర్పంచులను పోలీసులు అరెస్టు చేసి గోషామహల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున తమ బిల్లులు చెల్లించాలని డిమాండ్తో సర్పంచుల సంఘం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో పలువురు సర్పంచులు మంగళవారం అసెంబ్లీ వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. రాష్ట్ర మంత్రులకు తమ బాధలను చెప్పడానికి నిరసన వ్యక్తం చేశామని సుర్వి యాదయ్య గౌడ్ స్పష్టం చేశారు. కానీ మంత్రుల వద్దకు వెళ్లకుండానే పోలీసులు తమను అరెస్టులు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీలకు పెండింగ్ బిల్లులు 1000 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. రోజుకు 1000 కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం తమ సొంత నిధులను ఖర్చుపెట్టి ప్రభుత్వం చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నామన్నారు. అనేకమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని బిల్లులను ఇస్తామని చెప్పిన మంత్రి సీతక్క తమ మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, గత బిల్లుల చెల్లింపు కోసం 1,58 వేల కోట్ల రూపాయలు అప్పులు చేసిన ప్రభుత్వం సర్పంచ్లకు ఇవ్వాల్సిన 1000 కోట్లు ఇవ్వాలనే డిమాండ్ చేశారు. మాజీ సర్పంచులు గ్రామాల అభివృద్ధి కోసం పెట్టిన ఖర్చుల వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి 20 అవార్డులో వచ్చాయన్నారు. అంటే తాము గ్రామాల కోసం ఎంత కష్టపడినామో తెలుస్తుందని యాదయ్య గౌడ్ వివరించారు. బిల్లులు చెల్లించే వరకు తాము పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర సర్పంచుల సంఘం జాక్ కార్యదర్శి రాంపాక నాగయ్య, కార్యదర్శి కేశ బోయిన మల్లయ్య, బొడ్డు నరసింహా యాదవ్, మన్నె పద్మా రెడ్డి, ప్రభాకర్, మేఘరాజు, రాజేందర్ తో పాటు పలువురు వివిధ జిల్లాల నుంచి వచ్చిన సర్పంచులు పాల్గొన్నారు.

# పాలకుల చేతగానితనంతోనే ఎండుతున్న పొలాలు

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి**



**పెన్ పహాడ్, మార్చి 18 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో అసలు పాలన ఉందా? పరిపాలించేటోడు పట్టించుకోవట్లేదు కాబట్టే రైతుల పొలాలు ఎండుతున్నాయని మాజీ మంత్రి మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. అదే కాళేశ్వరం ప్రాజెక్ట్ తమకు అప్పగిస్తే మూడు రోజుల్లో రైతుల పొలాలకు నీళ్లు ఇచ్చి చూపిస్తామని దమ్ముందా రేవంత్ రెడ్డి అంటూ ప్రభుత్వానికి ఆయన సవాల్ విసిరారు. సూర్యపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం దుబ్బతండా, రత్యాతండాలో ఎండిపోయిన పంట పొలాలను మంగళవారం ఆయన పరిశీలించారు. రైతుల కష్టాలను అడిగి, జరిగిన పంట నష్టం వివరాలనూ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి రైతులకు ధైర్యం చెప్పారు.

**అకారణంగా సస్పెండ్**

రైతులు పొలాలు ఎండిపోయి కన్నీరు మున్నీరుగా విలపిస్తుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందని దుయ్యబట్టారు. రైతు సమస్యలపై ప్రశ్నిస్తే, వాస్తవాలు మాట్లాడితే తనని అకారణంగా బడ్జెట్ సమావేశాల నుండి సస్పెండ్ చేసినట్లు చెప్పారు. తనను ఏదో భయపెట్టాలని చూశారని, జగదీశ్ రెడ్డి భయపడే వ్యక్తి కాదు.. పోరాటం చేసే వ్యక్తి అన్నారు. యావత్ ప్రభుత్వం కుట్రజేసి తనను అసెంబ్లీ నుంచి బయటికి పంపినట్లు తెలిపారు. పెద్ద పెద్ద రాకాసులతోనే పోరాటం చేసి తెలంగాణను సాధించుకున్నాం. నిఖార్సయిన ఉద్యమకారుడిని తాను అన్నారు.

**కళ తప్పిన ఊర్లు.. ప్రజల ముఖాల్లో నవ్వులు మాయం.**

మళ్లీ రైతుల వద్దకే వచ్చిన.. రైతులతోనే మాట్లాడుతున్నా. వారి బాధలు అడిగి తెలుసుకుంటున్నట్లు తెలిపారు. ఇవ్వాళ ఊర్లు కళ తప్పాయి. గ్రామాల్లోని ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయమైంద న్నారు. రాష్ట్రంలో పాలన ఉందా. పరిపాలించేటోడు చేతగానోడు కాబట్టే రైతుల పొలాలు ఎండుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్, మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, పిఏసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి, నాయకులు మిర్యాల వెంకటేశ్వర్లు, తూముల ఇంద్రసేనారావు,బిట్టు నాగేశ్వరరావు, షేక్ షరీఫుద్దీన్, కొండేటి సుధాకర్, నెమ్మది నగేష్, భూక్య సైదా నాయక్, జేత్యు నాయక్, రాధాకృష్ణ, గోపి, సైదులు తదితరులు పాల్గొన్నారు

## పన్నులు చెల్లించి పోచంపల్లి

# అభివృద్ధికి సహకరించాలి

**మున్సిపల్ కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డి**



**భూదాన్ పోచంపల్లి, మార్చి 18 (ప్రజాజ్యోతి)** సకాలంలో పన్నులు చెల్లించి పోచంపల్లి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 మరొక 13 రోజుల్లో(మార్చి 31 తో)ముగుస్తున్నందున ఆస్తి పన్ను యజమానుదారులు త్వరపడి ఆస్తి పన్నులు, నీటి పన్నులు మరియు దుకాణాల ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ ఫీజులు మీ సంబంధిత వార్డు అధికారి వద్ద కానీ లేదా బిల్ కలెక్టర్ వద్ద కానీ లేదా మున్సిపల్ కార్యాలయం ప్రత్యేక కౌంటర్ యందు కానీ చెల్లించి రశీదు పొందలని కమిషనర్ తెలిపారు.

# జూపల్లి రామేశ్వరావుపై చర్యలు తీసుకోవాలి

**న్యాయవాది కమతం నాగార్జున**



**హుజూర్ నగర్ మార్చి 18 ( ప్రజాజ్యోతి)**

మేళ్లచెరువు రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 876లో10 ఎకరాల ప్రభుత్వ భూమికి ఫోర్జరీ పత్రాలతో సేల్ డీడ్ నిర్వహించిన మైహోమ్ సిమెంట్స్ చైర్మన్ జూపల్లి రామేశ్వరావు, ప్రభుత్వ భూమి రిజిస్టర్ కు సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ న్యాయవాది కమతం నాగార్జున హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు కు మంగళవారం ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ప్రభుత్వ భూమిని ఏ విధంగా ఫోర్జరి పత్రాలతో రిజిస్ట్రేషన్ నిర్వహించారు..?ఆ భూమిలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాల వివరాలు, గ్రామపంచాయతీ పన్ను ఎగవేతపై ఆధారాలతో లిఖితపూర్వకంగా వినతి పత్రం ఆర్డీవోకు అందజేశారు.అనంతరం న్యాయవాది కమతం నాగార్జున మాట్లాడుతూ మైహోమ్ సిమెంట్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావు బంధువు రౌతు భుజంగరావు పేరిట మేళ్లచెరువు రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 876 లో గల 10ఎకరాల ప్రభుత్వ భూమికి ఫోర్జరీ పత్రాలు సృష్టించారని ఆరోపించారు.ఈ సర్వే నెంబర్లు మొత్తం 446 ఎకరాల ప్రభుత్వ బంచారాయి భూమి ఉండగా, 10 ఎకరాల ప్రభుత్వ భూమి హైదరాబాద్ కు చెందిన రౌతుభుజంగరావు అనే వ్యక్తి మైహోమ్ అధినేత జూపల్లి రామేశ్వరావుకు విక్రయించినట్లుగా రెవిన్యూ, సబ్ రిజిస్టర్ అధికారులను తప్పుదోవ పట్టించి ప్రభుత్వ భూమికి సెల్ డిడ్ నిర్వహింసినట్లు పేర్కొన్నారు.అనంతరం సేల్ డిడ్ నిర్వహించిన ప్రభుత్వ భూమిని లావుని పట్టాగా మైహోమ్ సిమెంట్స్ పేరిట రెవిన్యూ రికార్డులు,పహానిల్లో అధికారులు నమోదు చేశారు. ఎటువంటి క్రయవిక్రయాలకు అవకాశం లేని, నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూమికి ఫోర్జరీ పత్రాలు సృష్టించి అట్టి భూమిని కబ్జా చేసి మైహోమ్ సిమెంట్ పరిశ్రమ ప్రధాన గేటు నిర్మించారని, అట్టి అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని ఫిర్యాదు దారుడు పేర్కొన్నాడు.10 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేయడమే కాకుండా, అక్రమ నిర్మాణాలు చేపట్టి గ్రామపంచాయతీకి పన్ను కూడా చెల్లించడం లేదని న్యాయవాది నాగార్జున ఆరోపించారు. ప్రస్తుతం ఈ పది ఎకరాలకు దక్షిణ హద్దుగా ఉన్న డొంకదారిని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, అట్టి అక్రమ నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమికి సేల్ డీడ్ నిర్వహించిన మైహోమ్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావు సహా మరో 6 మందిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. మైహోమ్ సిమెంట్స్ యాజమాన్యం నుండి 10 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆయన ఆర్డిఓను కోరారు.

# చందంపేట మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**- గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి - విద్యార్థులు చదువులలో రాణించాలి**

**- పేదవారికి మెరుగైన చికిత్స అందించాలి - కలెక్టర్ ఇలా త్రిపాఠి**




**దేవరకొండ, చందంపేట,మార్చి 18 (ప్రజా జ్యోతి)**
గర్భిణీ స్త్రీలు సరైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వారితోపాటు, వారికి పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అందువల్ల ప్రతి గర్భిణీ ఆరోగ్యవంతమైన పిల్లల్ని ప్రసవించేందుకు పండ్లు, పాలు, కూరగాయలు, ఆకుకూరలు, మాంసాహారం వంటి మాంసకృత్తులు, ప్రోటీన్లు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడం, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం, మూఢనమ్మకాలు, అవగాహన లోపం, తదితర కారణాల వల్ల జిల్లాలో శిశు మరణాలు సంభవిస్తున్నాయని, ఇకపై శిశు మరణలు సంభవించకుండా ప్రతి ఒక్కరూ ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలు, వారి తల్లిదండ్రులు, అత్తమామలు, కుటుంబంలో పెద్దలు దృష్టి సారిస్తే ఇవి తగ్గిపోతాయని తెలిపారు.మంగళవారం ఆమె చందంపేట మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలో సౌకర్యాలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకి ఇస్తున్న పౌష్టికాహారం, తదితర వివరాలను , రిజిస్టర్ లను పరిశీలించారు. ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని? పిల్లలు ఎంతమంది ఉన్నారని? అడిగి తెలుసుకున్నారు.అనంతరం బాలింతలు, గర్భిణీ స్త్రీలతో ఆమె మాట్లాడుతూ నవ మాసాలు మోసి పుట్టిన పిల్లలు చనిపోతే ఆ తల్లితో పాటు, కుటుంబానికి ఎంతో వేదన మిగులుతుందని, అందువల్ల అలా జరగకుండా మంచి ఆహారం తీసుకున్నట్లయితే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. శిశు మరణాలను నివారించడం, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, మహిళలు పౌష్టికాహారము,ఆరోగ్య పరీక్షలు తదితర అంశాలపై ఈనెల 28 న మేళా నిర్వహించడం జరుగుతుందని, ఈ మేళాకు హాజరు కావాలని ఆమె కోరారు.గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారంతో పాటు ,క్రమం తప్పకుండా ఆస్పత్రులకు వెళ్లాలని పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో లింగ నిర్ధారణ పరీక్ష చేయించుకోవద్దని, ఒకవేళ ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్ష చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యాధికారి ,సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి అందరు విధులకు హాజరు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మందుల స్టాక్ రిజిస్టర్ తదితర వివరాలు అన్నింటిని జిల్లా కలెక్టర్ పరిశీలించడమే కాక ,ఆసుపత్రి ని తిరిగి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఆ తర్వాత జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని తనిఖీ చేశారు. ఆరవ ,పదవ తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థినిల చదువుకు సంబంధించిన పలు అంశాలను పుస్తకాలు చదివించడం,ప్రశ్నలు, జావాబుల ద్వారా వారి సామర్థ్యాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, తహసిల్దార్ శ్రీనివాస్ ,ఎంపీడివో లక్ష్మి, వైద్యాధికారి చందూలాల్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ఎస్ఓ కవిత, తదితరులు ఉన్నారు.

# గ్రామాల్లో గుప్పుమంటున్న గుడుంబా

**జోరుగా పట్టికే బెల్లం అమ్మకం**

**మద్యానికి దీటుగా నాటుసారా అమ్మకాలు**

**మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ**

**లబోదిబోమంటూ విలపిస్తున్న నిరుపేద కుటుంబాలు**



**మోతె మార్చి 18 (ప్రజా జ్యోతి):**
సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రంలోని పలు గ్రామాలలో గుడుంబా గుప్పుమంటుంది. ఇదంతా తెలిసిన సంబంధిత ఎక్సైజ్ శాఖ పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బహిరంగంగా గుడుంబా అమ్మకాలు జరుగుతున్న ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు మోతె మండల పరిధిలో ని పలు గ్రామాలలో సుమారు 90 పైగా గుడుంబా కేంద్రాలు ఉన్నాయని స్థానికుల ద్వారా తెలిసింది మద్యం తాగడానికి స్తోమత లేని వారు గుడుంబా కేంద్రాలకు వెళ్లి తాగుతున్నట్టు తెలిసింది. లీటరుకు 100 రూపాయలు నుండి 120 వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. గుడుంబాకు బానిసై కుటుంబాలలో కలహాలు అనారోగ్యానికి గురవుతున్నారని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. గుడుంబా మత్తులో రాత్రి వేళలో గొడవలు సృష్టిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో మద్యంతో దీటుగా గుడుంబా అమ్మకాలు కొనసాగుతున్నాయని తెలిపారు. గతంలో గుడుంబా తయారీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి గుడుంబా కు వాడే నల్ల బెల్లాన్ని నిషేధించింది. తెల్ల బెల్లం పై ఆంక్షలు విధించిన అయినా కొంతమంది పట్టికి బెల్లాన్ని అక్రమ మార్గాల ద్వారా పక్కన ఉన్న తండాల వారికి సరఫరా చేస్తున్నారని తెలిపారు. వారు తండాలలోని వ్యవసాయ బావుల వద్ద,తండాలలోని ఇండ్ల సమీపంలో గుడుంబా కేంద్రాలను ఏర్పాటు చేసి గుడుంబా తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఇలా తయారు చేసిన గుడుంబాను రాత్రి వేళలో మోతె మండల కేంద్రం నుంచి పలు గ్రామాలలో యదేచ్ఛగా చేరవేస్తున్నట్లు సమాచారం ఇంత జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్టుగా ఎక్సైజ్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు నిద్రమత్తును వదిలి గుడుంబా కేంద్రాలపై దాడులు నిర్వహించి గుడుంబా తయారీ స్థావరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పదో తరగతి పరీక్షలపై

# ప్రత్యేక దృష్టి సారించాలి

**ప్రధానోపాధ్యాయురాలు నర్స కుమారి**




**గరిడేపల్లి,మార్చి 18(ప్రజా జ్యోతి):**
పదో తరగతి పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించాలని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు నర్స కుమారి అన్నారు.మంగళ వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు పార్టీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించి చదువుకున్న స్కూల్ కి,ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు పదేళ్ల ఉపాధ్యాయుల ద్వారా నేర్చుకున్న అనుభవాలను గుర్తు చేసుకుంటూ క్రమ శిక్షణతో చక్కని విద్యాభ్యాసం పొందామని తెలిపారు. ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కట్ట శ్రీను, రాంప్రసాద్,ప్రభాకర్,నిమ్మల శ్రీనివాస్,పి.శ్రీనివాస్,నగేష్, మణికుమారి,కోటేశ్వరరావు, జ్యోతి,కోటి,తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లుగా దేవాదుల నిర్లక్ష్యం

**చర్చల లేని రోజే కెసిఆర్ వచ్చి వెళతారు**

**మామూలు రోజుల్లో సభను ఎదుర్కొనే ధైర్యం లేదు**

**దేవాదుల పంపులను ప్రారంభించిన మంత్రులు**

**వరంగల్,మార్చి18:** గత పదేళ్లు దేవాదులను నిర్లక్ష్యం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. వైఎస్సార్ ఉన్నప్పుడే దేవాదుల ఫేజ్ 1 పూర్తయిందన్నారు. మూడో ఫేజ్ పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దేవాదుల పంప్ హౌస్ ఫేజ్ 3 లో భాగంగా నిర్మించిన మోటార్లను మంత్రులు ఉత్తమ్, పొంగులేటి ఆన్ చేశారు. ఒక మోటార్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పొంగులేటి.. గత ప్రభుత్వం కమిషన్ల కోసమే తాపత్రయపడింది కానీ.. ప్రాజెక్టును పట్టించుకోలేదన్నారు. సాగునీటి సమస్యకు గత ప్రభుత్వమే కారణమని విమర్శించారు. మిషన్ భగీరథ పేరుతో 39 వేల కోట్లు- ఖర్చు చేసినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. సమాధానం చెప్పాల్సి ఉంటది కాబట్టే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదన్నారు. చర్చ లేనిరోజునే కేసీఆర్ అసెంబ్లీకి వస్తారని ఎద్దేవా వేశారు పొంగులేటి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదు.. అందుకే చర్చ లేని సమయంలో.. బడ్జెట్ చదివే సమయంలో అసెంబ్లీకి వచ్చిపోతున్నారని మండిపడ్డారు. ఇవాళ రాష్ట్రంలో ఉన్న నీటి ఎద్దడికి కారణం కేసీఆరే.. కేసీఆర్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసింది.. కమిషన్ల కోసం శిలా ఫలకాల కోసమే కొత్త ప్రాజెక్టులు తెచ్చారు.. దేవాదులను నిర్లక్షయం చేశారు ఆరోపించారు. ఇక, ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనుకున్న దాని కంటే రైతులు ఎక్కువ సాగు చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రైతుల పంటల ఎండిపోకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నాం.. బడ్జెట్ సమావేశాల కంటే రైతుల సమస్యలే ముఖ్యమని వచ్చాం.. ఎంత పొద్దుపోయినా పంపు ఆన్ చేసి వెళతాం.. నాటి ప్రభుత్వం దేవాదుల పూర్తి చేసి ఉంటే ్గ÷తులకు ఈ స్థితి వచ్చేది కాదు అన్నారు. ఇక, అంచనా వ్యయం పెరగడానికి కూడా కేసీఆర్ నిర్లక్షయమే కారణం.. తాగునీరు, సాగునీరు సమస్యకు గత కేసీఆర్ సర్కారే కారణమని ఆరోపించారు. ఒక లిఫ్టుతో ఆపరేట్ చేసినా 60-70 వేల ఎకరాల ఆయకట్టు-కు ప్రయోజనం చేకూరేది.. యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. దేవాదుల ఆయకట్టుకు నీరందించడం సంతోషంగా ఉందన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. స్టేషన్ ఘన్ పూర్, జనగామ,పాలకుర్తి,పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల్లోని ఆయకట్టుకు నీరందుతుందన్నారు. గత పదేళ్లుగా దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.